1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ

గురువారం | సెప్టెంబర్ 07, 2023 | www.navatelangana.com

కొనసాగుతున్న మూసీ నీటి విడుదల

నవతెలంగాణ-కేతెపల్లి

ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరదనీరు వచ్చి చేరడంతో మూసి ప్రాజెక్టు ఐదు క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల బుధవారం కొనసాగింది. మూసీ ఎగువ ప్రాంతాల నుంచి10వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరడంతో మూసి ప్రాజెక్టు 5 క్రస్ట్ గేట్లు 3,4,8,10,12 లను, ఒక్కో గేటునుమూడు అడుగుల మేర ఎత్తి దిగువ మూసిలోకి 10వేల క్యూసెక్కుల నీటిని నీటి పారుదల శాఖ అధికారులు విడుదల చేస్తున్నారు.ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 645 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 643.60 అడుగుల వద్ద స్థిరంగా ఉంది.ప్రాజెక్టు నీటి నిలువ సామర్థ్యం 4.09 టి ఎం సి ల నీరు వచ్చి చేరింది.మూసీ కుడి ఎడమ కాలువల ద్వారా 282 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండడంతో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని డ్యామ్ ఇంజనీర్లు ఉదయ్ కుమార్, మమత లు చెప్పారు.



టైం స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-హాలియా

స్థానిక టైం పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు కృష్ణుడు మరియు రాధా వేషధారణలో అందర్నీ అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టైం పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి,డైరెక్టర్లు మంద నరేందర్‌రెడ్డి, శ్వేత, విద్యార్థులు పాల్గొన్నారు.





తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలి

- పోషణ్ మహా కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తల్లిపాలతో పాటు శిశువులకు అదనపు ఆహారం ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ పద్మ కోరారు. బుధవారం పట్టణంలోని సీతారాంపురం సెక్టర్ లో గర్భిణీలు, బాలింతలు, తల్లులకు కాంప్లిమెంటరీ ఫీడింగ్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు తప్పనిసరిగా ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. పిల్లలు శారీరకంగా మానసికంగా ఎదగడానికి సాధారణ మానవ జీవ వికాసానికి మంచి పోషకాహారం అవసరం అన్నారు. తల్లిపాలతో పాటు ఉడికించిన గుజ్జుగా చేసిన అరటి, బొప్పాయి, అన్నం, రొట్టె కూడా తినిపించవచ్చు అన్నారు. మీ బిడ్డకు సంపూర్ణమైన పోషకాహారం ఇచ్చినప్పుడే ఎత్తుకు తగ్గ బరువు.... వయసుకు తగ్గ బరువు ఉంటారన్నారు. ఈ కార్యక్రమం లో టీచర్స్ విజయ, గౌసియా, నజీమా, శేషు మని, మెహరాజ్, షబానా, షాహిన్, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-మర్రిగూడ

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 11 నుండి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నామని తెలియజేస్తూ జెఏసి ఆదేశాల మేరకు బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎం.మహేందర్ రెడ్డి కి సిఐటియు,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉద్యోగులు సమ్మె నోటీసు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రజా నాట్యమండలి జిల్లా కన్వీనర్ చెల్లం పాండురంగారావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,వివిధ గ్రామాల అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.



అభ్యాస్ ప్రైమరీ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని అభ్యాస్ ప్రైమరీ స్కూల్లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషాధరలతో అలరించారు.అనంతరం అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వంగాల నిరంజన్‌రెడ్డి పుష్పలత మాట్లాడుతూ అన్ని పండుగల సాంప్రదాయాలను చిన్నారుల్లో పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు అనిత, వెంకట్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, పర్వీన్, రాధా తదితరులు పాల్గొన్నారు.

నవజీవన్ పాఠశాలలో....

స్థానిక నవజీవన్ హైస్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారని స్కూల్ కరస్పాండెంట్ శ్రీరమకవచం నాగరాజు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారి బాల బాలికలు శ్రీ కృష్ణుడు, యశోద,గోపికల వేషధారణలతో ఆలరించారు.ఇలాంటి కార్యక్రమాలు చేయుట వలన విద్యార్థులకు మన సంప్రదాయాలు , పండుగలు వాటి విశిష్టతపై అవగాహన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ విజయకుమారి, డైరెక్టర్ నాగమణి, ఉపాధ్యాయులు శ్రీనాథ్, పురుషోత్తంరెడ్డి, వాజిద్, శ్రీధర్, పాపయ్య, వెంకటేశ్వర్లు, సరస్వతి, హైమవతి,రేణుక, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు భవాండ్ల పాండు డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రవీంద్రనగర్, ప్రకాష్ నగర్ కాలనీలలో పేద ప్రజలు నిరసన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అందించే



సంక్షేమ పథకాలు ఆయా పార్టీల కార్యకర్తలకే అందుతున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దేశీరాంనాయక్, ఊర్మిల,జానయ్య మల్లారెడ్డి, అంకెయ్య, వెంకట్రావు, రాములు, లక్ష్మమ్మ, మల్లమ్మ, వెంకటయ్య, బుచ్చయ్య, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరు పట్ల సర్పంచుల ఆగ్రహం

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని విద్యుత్ శాఖ అధికారుల పనితీరు పట్ల సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మండల పరిషత్ హాలులో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అమరావతి సైదులు అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో శ్రీనివాస్ నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బి. వెంకటరమణ చౌదరి బాబీ మాట్లాడుతూ తం గ్రామం మరో ఐదు గ్రామాలకు విద్యుత్ సరఫరా సక్రమంగా జరగడం లేదని, ఒకే లైన్ మెన్ ఉండే వాడని అతని చర్య తీసుకున్న తర్వత కాన రావడం లేదని, కేవలం ఆర్టిజన్స్ తో పనులు చేయిస్తున్నారని పూర్తి స్థాయిలో లైన్ మెన్ ను నియమించాలని కోరారు. అదే విధంగా జంకు తండా మరో 6 తండాలకు సక్రమంగా జరగడం లేదని దీంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బి. అన్నారం గ్రామానికి మిర్యాలగూడ సెక్షన్ ద్వారా విద్యుత్ సరఫరా చేయాలని, త్రిపురారమ్ సెక్షన్ ద్వారా వద్దని సర్పంచ్ వీరారెడ్డి అన్నారు. తమ గ్రామంలో విద్యుత్ సరఫరా సక్రమంగా జరగడం లేదని సర్పంచ్ బి. అశోక్ రెడ్డి ఆరోపించారు. మిర్యాలగూడ మండలంలో 4,163 రైతుల ఖాతాలకు గాను 3,401మంది ఖాతాల్లో 211.5కోట్ల రూపాయల రుణ మాఫీ జరిగిందని మండల వ్యవసయాధికారి స్టెఫీ గ్రాఫ్ తెలిపారు. దశాబ్ది వేడుకలలో భాగంగా 6గొర్రెల యూనిట్లు పంపిణీ చేశామని, మరో 36 పంపిణీకి పరిశీలన జరుగుతుందని జెవిఓ జానీపాషా అన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి కోరారు. సమావేశంలో తహసీల్దార్ హరిబాబు, పిఏసిఎస్ చైర్మన్ వి. రామకృష్ణ పాల్గొన్నారు.

11న ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ ధర్నా

- సంక్షేమపథకాలు పేదలకు అందించాలి
- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 11న అన్ని మండల కేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు.బుధవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో వేములపల్లి ఉమ్మడి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపుతున్న ప్రభుత్వాలు ప్రజల దృష్టి మార్చేందుకు అనేక కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ప్రజలు సమస్యలతో సతమతమవుతుంటే, పెరిగిన ధరలతో అల్లాడిపోతుంటే ప్రజల కష్టాలను పట్టించుకోకుండా ఇండియా పేరును భారత్‌గా మరుస్తున్న విషయాన్ని తెరపైకి తీసుకొచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.పెరిగిన నిత్యావసర వస్తువుల



ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా మోడీకి వ్యతిరేక పవనాలు విస్తున్నాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు సొంత పార్టీ కార్యకర్తలకు ఇస్తూ నిజమైన పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామాల్లో వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. ప్రజా వ్యతిరేక విత్తనాలపై పార్టీ పిలుపుమేరకు గ్రామాల్లో వార్డులలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈనెల 10 నుంచి 17 వరకు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నామనితెలిపారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వేములపల్లి, మాడ్గులపల్లి మండలాల కార్యదర్శులు పాదూరు శశిధర్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యుడు ఆర్.పరుశరాములు,మండల కమిటీ సభ్యులు నాగిరెడ్డి,భిక్షం,పతాని శ్రీను,బొంగరాల వెంకటయ్య,ఏసు బాబు,నాగమణి,వెంకన్న,యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యానాల రాధాకృష్ణారెడ్డి మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- ఆయన మరణం పార్టీకి తీరని లోటు
- జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, కార్మిక నాయకులు యానాల రాధాకృష్ణారెడ్డి (వైఆర్ కె రెడ్డి) మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం అనారోగ్యంతో మరణించిన వైఆర్‌కె రెడ్డి పార్థివ దేహం పై పార్టీ ఎర్రజెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సుమారు 3 దశాబ్దాల పాటు ఆర్టీసీ కార్మికుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని, చిన్ననాటి నుండి తుది శ్వాస విరిచే వరకు కమ్యూనిస్టు ఉద్యమాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నిస్వార్థ కమ్యూనిస్టు అని కొనియాడారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం జరిగిన దీర్ఘకాలిక సమ్మెలలో, ప్రవేట్ సర్వీసులను ఆర్టీసీ స్వాధీనపర్చుకోవాలి అనే సాగిన ఉద్యమాలలో సమరశీలంగా పోరాడారని గుర్తు చేశారు. వారు సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులుగా, సీఐటీయూ జిల్లా కోశాధికారిగా, ఆర్టీసీ లో సీఐటీయూ అనుబంధ యూనియన్ ఎస్‌డబ్ల్యూఎఫ్‌లో డిపో, రీజియన్, రాష్ట్ర స్థాయిలో వివిధ బాధ్యతల్లో పని చేశారని గుర్తు చేశారు.వారిని ఇటీవల కాలంలో పరమార్శించడానికి వెళ్ళినప్పుడు గత జ్ఞాపకాలను నెమరువేస్తూ రాబోయే కాలంలో పార్టీ నిర్వర్తించే ఉద్యమాల గురించి సలహాలు సూచనలు చేశారని గుర్తు చేశారు. చిన్ననాటి నుండి కమ్యూనిస్టు పార్టీలో సీపీఐ(ఎం) లో చేరి నకరేకల్లు, నల్లగొండ ప్రాంతాలలో ఉద్యమ విస్తరణకు కృషి చేశారని చెప్పారు.ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలతో పాటు కార్మిక ఉద్యమాలకు కూడా తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పార్టీ



శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారికి నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హశం, పట్టణ కార్యదర్శి ఎం డి. సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, నన్నూరి వెంకటరమణారెడ్డి, తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

పలువురి సంతాపం

సీఐటీయూ జిల్లా సీనియర్ నాయకులు వై ఆర్ కె రెడ్డి మరణం కార్మికోద్యమాలకు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు పెన్నా అనంతరామ శర్మ, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ, రైతు సంఘం జిల్లా నాయకులు ఉట్కూరి నారాయణరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మహిళ కార్మికుల జిల్లా కన్వీనర్ దండెం పల్లి సరోజ, ఎస్ డబ్ల్యు ఎఫ్ రీజియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాంబాబు, అధ్యక్ష కార్యదర్శులు బత్తుల సుధాకర్, కందుల నరసింహ సంతాపం తెలిపారు

విద్యార్థినుల ఆత్మహత్య ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు అనుమానస్పదంగా ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి చెందిన విద్యార్థులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ సోషల్ మీడియా, టీవీ, సెల్ ఫోన్ ప్రభావము వలన యువతీ, యువకులు పక్కదారి పడుతున్నారని అదుపులేని ఇన్స్టాగ్రాములు వాట్సాప్ లో మనుషుల ప్రాణాలు తీస్తున్నాయని అన్నారు. విద్యార్థినిల వాయిస్ రికార్డు బయటకు వచ్చిందని దాని ప్రకారంగా ఇన్స్ ట్రా గ్రామ్ లో వారి డీపీలను మార్చి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని వారు గడ్డి మందు తాగిన తదుపరి మాట్లాడిన మాటలు పరిగణలోకి తీసుకొని విచారణ జరపాలని కోరారు. జిల్లా పోలీసు యంత్రాంగం సమగ్ర విచారణ జరపాలని వారి కాల్ డేటా ఆధారంగా దోషులు ఎవరైనా ఉంటే దొరకబట్టి శిక్షించాలని డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యులను పరమార్శించిన వారిలో ఐద్వా జిల్లా



ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, జిల్లా కమిటీ సభ్యురాలు కనుకుంట్ల ఉమా రాణి, బొల్లేపల్లి మంజుల, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లాకేంద్రంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ పట్టణంలో విద్యార్థులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ధర్నా



మిర్యాలగూడలో..

నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు ప్రసన్న మాట్లాడారు.ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న శివాని, మనిషా ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు.ఇన్‌స్టాగ్రాంలో అశ్లీలకరమైన ఫొటోలను మార్ఫింగ్ చేసి 15 లక్షల రూపాయలు ఇవ్వాలంటూ బ్లాక్‌మెయిల్ చేసిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ కేంద్రాలకు ఉన్నత చదువుల కోసం వచ్చి బాగా చదువుకొని తన కూతుళ్లు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తున్న తల్లిదండ్రులకు శవాల రూపంలో ఇంటికి వెళ్లడం దుర్మార్గపాలనకు నిదర్శనమన్నారు.విద్యార్థినులకు, మహిళలకు రక్షణ కల్పిస్తున్నామని పోలీసు షీ టీమ్‌లు ఏర్పాటు చేస్తే ప్రచారంలో ఫుల్... రక్షణ నిల్ అన్నట్టుగా ఉందన్నారు. జిల్లాలో ఉన్న బాలికల విద్యాసంస్థల చుట్టూ పోలీసు వారి పెట్రోలింగ్ పెంచాలని కోరారు. సమాజంలో విద్యార్థినుల, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై దాడులపై సెమినార్ రూపంలో విద్యార్థులను చైతన్య పరచడంలో షీటీమ్‌లు సరైన పాత్ర పోషించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర సైదా నాయక్, డివిజన్ కార్యదర్శి జగన్ నాయక్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న, టౌన్ అధ్యక్ష కార్యదర్శులు నుమాన్, వినయ్, మండల కార్యదర్శి వంశీ, నాయకులు తరుణ్, సమీర్, రవి, ఆనంద్, ప్రసాద్, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

నల్గొండకలెక్టరేట్: భారత విద్యార్థి ఫెడరేషన్ నల్గొండ జిల్లా కమిటీ



నల్లగొండలో...

ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ క్లాక్ టవర్ సెంటర్లో ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో నిరసన ర్యాలీనిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిరాలు లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న శివాని, మనిషా ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. ఇంస్టాగ్రామ్ లో అశ్లీల కరమైన ఫోటోలు మార్ఫింగ్ చేసి 15 లక్షల రూపాయలు ఇవ్వాలంటూ బ్లాక్మెయిలింగ్ చేసిన వారిపై సమగ్ర విచారణ చేపట్టి విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, యశ్వంత్, నిశ్వంత్, ప్రశాంత్, గణేష్, కళ్యాణి, స్వప్న, కావ్య, అంజలి, దేవి, కవిత, సంధ్య నీరజ, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.67 కోట్లు మంజూరు

- 38 పనులు 83 కిలోమీటర్లు
- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.67 కోట్లు నిధులు మంజూరైనట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్టిఎస్‌డిఎఫ్ నుండి 38 పనులు 83 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి జీవో ఎంఎస్ నెంబర్ 243 ద్వారా అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ వచ్చిందన్నారు .నియోజకవర్గానికి గతంలో ట్రైబల్ వెల్ఫేర్ ,పంచాయతీరాజ్ ద్వారా నిధులు మంజూర య్యాయన్నారు.మొత్తం రూ.124 కోట్లతో బీటీరోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో తండాలను, గ్రామాలను కలుపుతూ రవాణాకు ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.ట్రైబల్ వెల్ఫేర్ కమిటీలో మెంబర్‌గా ఉండడం వల్ల దేవరకొండ నియోజకవర్గానికి అధిక నిధులు తెచ్చుకునే అవకాశం వచ్చినట్లు తెలిపారు.త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని జిల్లా అధికారులతో మాట్లాడా మన్నారు. నియోజకవర్గానికి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించిన సీఎం కేసీఆర్‌కు,మంత్రి జగదీశ్‌రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు .ఈ సమావేశంలో జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్ ,మున్సిపల్ వైస్ చైర్మెన్‌ఎండి రహత్ అలీ, రైతుబంధు అధ్యక్షులు బోయినపల్లి శ్రీనివాస్‌గౌడ్,సర్పంచులఫోరం మండల అధ్యక్షులు నేనావత్ శ్రీనునాయక్ ,వేముల రాజు ,బొడ్డుపల్లి కృష్ణ,కాటంగౌడు, సత్యనారాయణ, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

చండూర్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

నవతెలంగాణ-చండూరు

రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతిష్టాత్మకంగా చండూరు మండలం తోపాటు, మిగతా నాలుగు మండలాలను రెవిన్యూ డివిజన్ గా గెజిట్ చేసినందుకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, చండూర్ రెవిన్యూ డివిజన్ ఏర్పాటును స్వాగతిస్తూ, హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐదు మండలాలకు చండూరు అతి దగ్గరగా ఉంటుందన్నారు. చండూరును రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రెవెన్యూ డివిజన్ల అధికారిని, కార్యాలయా సిబ్బందిని, కార్యాలయంఏర్పాటుచేసి మౌలిక వసతులు,శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని నెలకొల్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే రెవెన్యూ డివిజన్ సంబంధించిన మౌలిక వసతులను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎంమండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, సిపిఎం చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియా బేగంతదితరులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిషన్ వాత్సల్య స్పాన్సర్‌షిప్ కోసం 0 నుంచి 18లోపు ఉన్న బాలబాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ మమత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు, తల్లిదండ్రులు ఎవరో ఒకరు మరణించిన వారి పిల్లలు దరఖాస్తు చేసుకునే అర్హత ఉందని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రతినెలా రూ.4 వేల ఆర్థికసాయం అందిస్తామన్నారు.తల్లిదండ్రులు లేని పిల్లలు, పోషణం భారంగా ఉన్న పిల్లలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారి పిల్లలు, అంగవైకల్యం ఉన్న పిల్లలు, బాల కార్మికులు, భిక్షాటన చేసుకునే పిల్లలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, బతికున్న వారి తల్లిదండ్రుల ఆధార్ కార్డు, సంరక్షకుల ఆధార్ కార్డు, స్కూల్ స్టడీ సర్టిఫికేట్, జాయింట్ బ్యాంకు ఖాతా, ఒక పాస్‌ఫొటోతో సంబంధిత దరఖాస్తు ఫారం నింపి జత చేసి ఈ నెల 15 లోపు స్థానికంగా ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

విద్యార్థినుల ఆత్మహత్యకు కారణమైన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ సంక్షేమ హాస్టల్ ఇద్దరు విద్యార్థినీలు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై సమగ్ర విచారణ చేసి దోషులను శిక్షించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బు డి గా వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ మధ్యకాలంలోనే సామాజిక మద్యం లోను వారి ఫోటోలను అశ్లీలంగా చిత్రీకరణ చేసి పెట్టడంతో విద్యార్థులకు మనోవేదనకు లోనై ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. దోషులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్,కుర్ర రాహుల్,కాట్రావత్ దేవేందర్, గౌతమ్, నరేందర్, మనోజ్, వేణు, శంకర్, ఆంజనేయులు,ఉదేయ్, ప్రకాష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండలో..

దామరచర్ల: నల్గొండ జిల్లా పట్టణ కేంద్రంలో ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విద్యార్థులు ర్యాలీతో పాటు జాతీయ రహదారిపై అనంతరం రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్,అశోక్ మనోహర్ ,శీను ,చంటి, మహేష్ మల్లేశ్వరి , శ్రీహర్షిని శిరీష, మాధవి, అనిత, ఉమా తదితరులు పాల్గొన్నారు



దామరచర్లలో..

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌టీపీ నాయకులు చిత్తలూరి యల్లయ్య, బండారి సోమయ్య, మామిడి వీరన్న, గంట పుల్లయ్య, ఎడ్ల శ్రీను, గంట కొమురయ్య, గుండు ప్రశాంత్, గంట హరీశ్ ,గంట రాజు, ఐనాల శేఖర్, తోట సోమయ్య, పూడూరి రమేష్, ఓర్సు సోమరాజు, జక్కలి రాజు బుధవారం ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య,గుండగాని అంబయ్యగౌడ్, మార్కెట్ వైస్‌చైర్మెన్ యనాల రామిరెడ్డి ,ఈరేటి అంజి ,ఈదుల కిరణ్‌కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు బండగొర్ల ఎల్లయ్య, బోయిని లింగమల్లు, గండమాల సత్తయ్య, చిత్తలూరి యాదగిరి ,బొమ్మగాని నాగరాజు, లింగరాజు, మహేష్, యుగంధర్, మహేష్, మల్లయ్య పాల్గొన్నారు.

గ్రామ సమీక్ష యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-కొదడరూరల్

పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల ఆడిటోరియంలో ఊరు మనదిరా కాంగ్రెస్ మనదేరా అనే నినాదం గ్రామ సమీక్ష యాత్రను బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన చేపట్టిన ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కరపత్రం పాట ఆవిష్కరించారు.రాబోయే ఎన్నికల్లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. దేశ ప్రధానిగా రాహుల్, రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కావడం ఖాయమని జోస్యంచెప్పారు.ప్రస్తుతం ఉన్న బీఆర్ఎస్‌ను గద్దెదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామరాజు,కెనడీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా రవీందర్

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ ఉపాధ్యాయులు మల్లెపాక రవీందర్‌కు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కుమార్ చేతుల మీదుగా అవార్డు ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయ సంఘం నేతలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం అభినందనలు తెలిపారు.



ఇంటికి చేరిన సైదన్న సహాయనిధి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలపరిధిలోని గారకుంట తండా గ్రామానికి చెందిన గుగులోతు కోటేశ్వరరావు ఆరు నెలల కింద జ్వరం రక్తకణాలు పడిపోవటం వల్ల హాస్పిటల్లో జాయిన్ అయి ట్రీట్మెంట్ తీసుకోవటం జరిగింది. ఇట్టి బిల్లులను గ్రామశాఖ అధ్యక్షులు మీసాల సైదానాయకర్ నేరుగా తీసుకెళ్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఆ బిల్లులను స్థానిక శాసనసభ్యులు సీఎం సహాయనిధి నుండి రూ.26వేలను గ్రామ నాయకులు నేరుగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందజేశారు.గ్రామంలో ఎవరికైనా అనారోగ్యం హాస్పిటల్లో చేరిన బాధితులు ఎవరైనా ఉంటే బిల్లులు తీసుకొచ్చి సీఎం సహాయనిధిని వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బాబునాయక్, నాయకులు రవీందర్‌నాయక్, విద్యాకమిటీ చైర్మన్ కోటయ్య, రవినాయక్, శ్రీనునాయక్, నాగు, పిల్లి రవిసైదా పాల్గొన్నారు.



ధనియాకుల లక్ష్మమ్మకు నివాళులు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని నాగులపాటి అన్నారం మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) నాయకులు ధనియాకుల గురువయ్య సతీమణి ధనియకుల లక్ష్మమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న యాదవ సంఘం రాష్ట్ర నాయకుడు కలంచర్ల చౌడయ్యయాదవ్ బుధవారం వారి గృహానికి విచ్చేసి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గరినే లింగయ్య, యగ్గడి మురళి, మీసాల లింగయ్య, సందీప్, సైదులు, లింగయ్య, లక్షమమ్మ కుటుంబ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శ్రీకాంత్, అరుణశ్రీ, పద్మ, అభిలాష్, గౌతమీ, శ్రీజా, ఉజష్ వర్మలను తదితరులు పాల్గొన్నారు.

సుధా కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ రుణమేళా

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని సుధా కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో రుణమేళా కార్యక్రమాన్ని మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ బుధవారం ప్రారంభించి మాట్లాడారు. ఇంటి మరమ్మతులకు, విస్తరణకై చిరు వ్యాపారస్తులకు, దుకాణదారులకు,చేతి పని వృత్తిదారులకు, వ్యాపార రుణాలు, తాకట్టు రుణాలు, టర్మ్‌లోన్లు, వాహనరుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, గిడ్డంగి సర్టిఫికెట్ల రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు ఇస్తామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాబ్యాంకు బ్రాంచ్ మేనేజర్ చెన్నూరు రవికుమార్, స్వామి వెంకటేశ్వర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.



18,10వ వార్డులో ఓటరు నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో 18, 10వ వార్డులో ఓటరునమోదు కార్యక్రమంపై అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి పదవ వార్డ్ కౌన్సిలర్ గుండా పనికుమారి, కౌన్సిలర్ కారింగుల విజయ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులంతా ఓటర్లు నమోదు చేయించుకోవాలన్నారు.ఓటరు లిస్టులో ఏమైనా తప్పులున్నట్టయితే వాటిని సరి చేసుకోవాలన్నారు.ఓటుహక్కు దేశ భవిష్యత్‌కు ఎంతో విలువైందన్నారు ఈ సందర్భంగా ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి చిట్యాల అమర్నాథ్‌రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



సబ్బండవర్గాల అభివృద్ధి కేసీఆర్ లక్ష్యం

నవతెలంగాణ-తిరుమలగిరి

బడుగు, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం కోసమే సీఎం కేసీఆర్ బీసీబంధు పథకాన్ని ప్రవేశపెట్టారని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.బుధవారం బీఆర్ఎస్ కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల గ్రామాల వారీగా ఎంపిక చేసిన 300 మంది లబ్దిదారులకు రూ.లక్ష చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీపీలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాల్సిందే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

ఉమ్మడి మండలాల్లోని జన్నారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి భూస్వాముల వద్ద కొనుగోలు చేసిన భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారిడేవిడ్ కుమార్, సీపీఐ జిల్లా నాయకులు దూళిపాల ధనుంజయనాయుడ్ డిమాండ్ చేశారు.బుధవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆయా పార్టీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ సీలింగ్ యాక్ట్ పూర్వం జన్నారెడ్డి భూస్వాముల పట్టా భూములు తాతలు, తండ్రులు నాడు కొనుగోలు చేసి నేటి వరకు కాస్తు,కబ్జాలలో ఉండి సేద్యం చేసుకుంటున్నా రైతులకు నేటి వరకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదన్నారు. ఇట్టి భూములను కొనుగోలు చేసుకున్న రైతులు అత్యధికులు ఎస్సీ,ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద రైతులు ఉన్నారన్నారు. రైతులందరికీ కలిసి కోర్టుకు వెళ్లడం మూలంగా అర్హులను గుర్తించి పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని కోర్టు చెప్పినప్పటికీ రెవిన్యూ అధికారులు నేటికీ పట్టా పాసు పుస్తకాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నారని విమర్శించారు. ఇంతకాలం నుండి రైతులకు పట్టా పాస్ పుస్తకం ఇవ్వకపోవడం మూలంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతుబంధు, రైతుబీమా, బ్యాంకు రుణాలు, కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జన్నారెడ్డి భూస్వాముల వద్ద కొనుగోలు చేసిన రైతులందరికీ పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి



సైదులు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మూరగుండ లక్ష్మయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తొట్ల ప్రభాకర్, అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ప్రజాపంద జిల్లా నాయకులుపేర్ల నాగయ్య, అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దింటి రంగారెడ్డి, నాయకులు కునుకుంట్ల సైదులు, బాణాల వెంక రెడ్డి, తొట్ల లింగయ్యబొజ్జ శీనుబత్తుల సోమయ్య కల్లేపల్లి భాస్కర్, కూసు సైదులు, దేశోజు మధు, మండడి భూపాల్‌రెడ్డి, సింహాద్రి, పల్లా సుదర్శన్, దేవరకొండ యాదగిరి, పులసరి వెంకట ముత్యం, భువనగిరి లింగయ్యమున్న అశోక్,ముండ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను ఈనెల 10 వ తేదీ నుంచి 17 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో జరిగిన పార్టీ త్రీ టౌన్, సూర్యాపేట రూరల్ కమిటీల ఉమ్మడి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.నాడు తెలంగాణ ప్రాంతంలో భూస్వాములకు, దొరలకు, రజాకార్లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. కమ్యూనిస్టుల ఫలితంగా పది లక్షల ఎకరాల భూమి పంచి,4000 గ్రామాలను వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించిన చరిత్ర కమ్యూనిస్టుల దేనని అన్నారు. నాటి పోరాటాన్ని బిజెపి పార్టీ వక్రీకరణ చేస్తూ హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తుందని ఆరోపించారు. నాడు కమ్యూనిస్టుల చేసిన పోరాట ఫలితంగానే తెలంగాణ ప్రాంతంలో ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్నారని తెలిపారు. నేటికీ పేదల వద్ద భూమి ఉందంటే అది కమ్యూనిస్టులు చేసిన పోరాటం త్యాగం వల్ల సాధ్యమైందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు.ధరల పెరుగుదల, నిరుద్యోగ సమస్యపై ఈనెల 10 వరకు నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు.దేశంలో రోజురోజుకు పేదల సంఖ్య, దరిద్రం పెరుగుతుందన్నారు. గతంలో దేశంలో 124 మంది కోటీశ్వరులు ఉంటే ప్రస్తుతం 145కు సంఖ్య పెరుగుతుందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో కోటి ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం మూలంగా రైతులు, వ్యవసాయ కార్మికులు,వృత్తిదారులపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ధరల వ్యతిరేకంగా కలిసిచ్చే శక్తులతో కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న చరిత్రను వక్రీకరిస్తుందన్నారు. హర్యానా రాష్ట్రంలో హిందూ, ముస్లింల మధ్యన, మణిపూర్ లో నాగా, కుకీల మధ్యన, కాశ్మీర్ ఫైల్స్ పేరుతో సినిమా, కేరళ స్టోరీతో సినిమా, రజాకార్ ఫైల్స్ పేరుతో తెలంగాణలో సినిమా తీసి చరిత్రను మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు.తెలంగాణలో బీజేపీ ఆటలను కట్టడం చేయడం కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు.రానున్న ఎన్నికల్లో సీపీఐ,సీపీఐ(ఎం)లు కలిసి ఐక్యంగా పోటీ చేస్తామన్నారు.సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు నాగిరెడ్డి శేఖర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి మేకనబోయిన శేఖర్, మండల కమిటీ సభ్యులు చెరుకు సత్యం, పందిరి సత్యనారాయణరెడ్డి, నారాయణ వీరారెడ్డి, గంటపంగా చంద్రయ్య, చెట్లింకి యాదగిరి,బోళ్ల నాగేందర్‌రెడ్డి, ఉయ్యాల పారిజాత, నల్లమేకల అంజయ్య, రెడ్డి, మోహన్‌రెడ్డి, మౌనిక, ఎల్లయ్య, కాముల్ల లింగయ్య, నెమ్మాది లాజర్, గుండాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి మరణం అత్యంత విషాదకరం

నవతెలంగాణ-సూర్యాపేట

టీఎస్‌యూటీఎఫ్ సభ్యులు, పెన్‌పహాడ్ మండలం సింగిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ జె.కవిత రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్రంగా కలచి వేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు.ఐచ్చిక సెలవు ప్రకటించిన విద్యాశాఖ అధికారులు ఉదయం అకస్మాత్తుగా ఆలస్యంగా ఐచ్చిక సెలవు రద్దయినట్టుగా సమాచారం ఇచ్చి ఉపాధ్యాయులందర్నీ విధులకు హాజరుకావాలని ఆదేశించారన్నారు.కాగా ఆలస్యంగా సమాచారం అందుకున్న లింగయ్య , కవిత ఉపాధ్యాయ దంపతులు హడావుడిగా పాఠశాలకు వెళ్లే మార్గంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారన్నారు.కవిత ఘటనా స్థలంలోనే మరణించారని ఆవేదన వ్యక్తంచేశారు. తీవ్రంగా గాయపడిన లింగయ్య ప్రస్తుతం సూర్యాపేట ఏరియా హాస్పిటల్ చికిత్స పొందుతున్నారని తెలిపారు. విద్యాశాఖ అనాలోచిత నిర్ణయాల వల్ల ఒక ఉపాధ్యాయురాలు ప్రాణాలు కోల్పోయారని విద్యాశాఖ అధికారుల అసంబద్ధ నిర్ణయాలను జిల్లా కమిటీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.ఈ సంఘటన నుండైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరవాలని,అనాలోచిత,ఆకస్మిక నిర్ణయాలు మానుకోవాలని హితవుపలికారు.ఈ సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, కవిత మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరుస్తున్నామని పేర్కొన్నారు. కవిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని తెలిపారు.



సాముల రామిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచంలోనే గొప్ప పేరు ప్రఖ్యాతులు గాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన సాముల రామిరెడ్డిని బుధవారం నాయీబ్రాహ్మణ సేవా సంఘం పట్టణ మాజీ అధ్యక్షుడు సుతారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మారుమూల గ్రామం అమరవరంలో జన్మించి ఉన్నత విద్యాభ్యాసం చేసి న్యాయవాదిగాను, పట్టణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగాను,వివిధ పదవులను చేపట్టిన రాంరెడ్డి టీటీడీ బోర్డు మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో హర్షణీయమన్నారు.రామిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దేవాలయాల అభివృద్ధికి, ధార్మిక ప్రచారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సురేష్,కొంగర హనుమంతు, గౌరవ అధ్యక్షుడు సుంకరిఉపేందర్, పిల్లుట్ల రవి ,కార్తీక్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ఆ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓరుగంటి అంతయ్య, తాటి విజయమ్మ, గడ్డం ఎల్లయ్య, బోనాల వెంకన్న, పాలబిందెల జాను, బాలయ్య, సోమయ్య, ప్రభాకర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో...

సూర్యాపేట: కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలమయ్యాయని సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు ఎల్గూరి గోవింద్ విమర్శించారు.బుధవారం స్థానిక కృష్ణ టాకీస్ ఏరియాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు వల్లపుదాసు సాయికుమార్, మామిడి సుందరయ్య,అర్వపల్లి లింగయ్య, మామిడి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలపై ధరలు పెంచి మోయలేని భారాలు మోపుతుందని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా స్థానిక సుందరయ్య నగర్ లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలపై ధరల బారాలు మోపుతూ పెద్దలకు ప్రభుత్వ సంస్థలను అప్పగిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బత్తుల వెంకన్న, సుందరయ్య నగర్ శాఖ కార్యదర్శి మొక్కెర్ల వెంకన్న, శాఖా సభ్యులు నగిరే వెంకన్న, మైసయ్య ,పార్వతమ్మ, బహదూర్, రేణుక ,మదర్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మండలకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన తెలిపారు.తహసీల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు యాదగిరిరావు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన నిత్యవసర సరుకులైన కూరగాయలు, పాలు, బియ్యం, పప్పులు, నూనెల ధరలు పెరిగి సామాన్యులపై భారం పడుతుందన్నారు.ఉపాధిహామీ చట్టాన్ని పట్టణంలో అమలు చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, నిర్మల యాకయ్య మిట్టపల్లి లక్ష్మి, సత్తయ్య ,వెంకటయ్య, సోమేశ్వర్, యాదగిరి, రాములు, యాదయ్య, సామేలు, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో...



గరిడేపల్లిలో...

గరిడేపల్లి : మండలకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం పెంచిన ధరలకు వ్యతిరేకంగా మెయిన్‌రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండలకార్యదర్శి షేక్‌యాకుబ్, దోసపాటి భిక్షం, మహబూబ్ అలీ, నందిపాటి మట్టయ్య, ఆకుల అరవిందు, దోసపాటి సుధాకర్, తంబడి భిక్షం, యానాల సోమయ్య, బొల్లేపల్లి శ్రీనివాస్, ఎస్‌కె హుస్సేన్ పాల్గొన్నారు.

ఒకే సముదాయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ప్రజలకు అన్ని ప్రభుత్వ శాఖలు ఒక సముదాయంలో ఉండడం వల్ల పరిపాలన సౌకర్యవంతంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. బుధవారం ఉదయం నూతన కలెక్టరేట్ సమీకృత సముదాయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయం (ఎఫ్14,15), ఉద్యానవన శాఖ అధికారి కార్యాలయం (24,27), ఉపాధి కల్పన కార్యాలయం (ఎస్-29) జిల్లా పరిశ్రమల శాఖ (ఎస్-19,20) జిల్లా ఆడిట్(ఎస్-10) కార్యాలయం ,జిల్లా సర్వే ల్యాండ్స్ కార్యాలయములను జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ వెంకట్రెడ్డి డీఎఫ్ఓ సతీష్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యంలో భాగంగా ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి కలెక్టరేట్ సముదాయంలో అన్ని శాఖల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. శాఖల వారీగా జిల్లా అధికారులను తమ సీటులో కూర్చోబెట్టి కలెక్టర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.కలెక్టర్ వెంట అగ్రికల్చరల్ అధికారి రామారావునాయక్, ఉద్యానవన శాఖఅధికారి శ్రీధర్, సీపీఓ వెంకటేశ్వర్లు, ఉపాధికల్పనాధికారి మాధవరెడ్డి, పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య జిల్లా ఆడిట్ అధికారి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



వెంకయ్య మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని తంగెళ్లగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ములుగురి వెంకయ్య మరణం ఆపార్టీకి తీరని లోటని ఆ పార్టీ మండల కార్యదర్శి రణపంగకృష్ణ అన్నారు. వెంకయ్య దశదిశ కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, గుర్రం గోపాలరెడ్డి, మూలుగురు సోమయ్య, శంకర్, నాగరాజు, లింగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీట్ సాధించిన పేదింటి బిడ్డ

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఆంబోజి సింధుజ నీట్ ఫలితాల్లో సత్తా చాటింది. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లో సీట్ సంపాదించింది. నీట్ పరీక్షలో 720 గాను 442 మార్క్సు సాధించినది. నిరుపేద కుటుంబానికి చెందినప్పటికి కష్టపడి చదివినది అని ఆమె తల్లిదండ్రులు తెలిపారు. తండ్రి ట్యూషన్ పాయింట్ నడిపిస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తమ గ్రామానికి చెందిన సింధుజ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లో ఎంబీబీఎస్ సీట్ సాధించడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. పలు పార్టీల నాయకులు ఆమెను అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కిరణ్, మాధవరావు బిఆరెస్ పార్టీకి చెందిన జయరాజు, బోసు బాబు, తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



యానాల రాధాకృష్ణారెడ్డి మృతి కార్మికవర్గానికి తీరని లోటు

నవతెలంగాణ-సూర్యాపేట

ఆర్టీసీ స్టాఫ్,వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) వ్యవస్థాపకుల్లో ఒకరైన యానాల రాధాకృష్ణారెడ్డి మృతి కార్మిక వర్గానికి తీరని లోటని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.రాంబాబు,నెమ్మాది వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.వారి మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.తన జీవిత కాలంలో ఆర్టీసీ కార్మికుల కోసం ఉద్యోగ విరమణ తర్వాత సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. తాను కమ్యూనిస్టు భావాలను పుణికి పుచ్చుకుని కార్మికుల ప్రయోజనాల కోసం జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.

వైఆర్‌కేరెడ్డికి విప్లవజోహార్లు

సీఐటీయూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, ఆర్టీసీ స్టాఫ్,వర్కర్స్ ఫెడరేషన్ నిర్మాతలలో ఒకరైన వైఆర్‌కె రెడ్డి మృతి కార్మికోద్యమానికి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.తాను ఉమ్మడి జిల్లా సీఐటీయూ కార్యదర్శిగా పని చేసిన సమయంలో జిల్లా ఆఫీసు బేరర్‌గా ఆయన ఎంతో సహకారం అందజేశారని కొనియాడారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగుల జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన రిలే నిరాహార దీక్షలకు బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణ రెడ్డి మద్దతు తెలిపి, మాట్లాడారు. విద్యాశాఖలో గత 15 సంవత్సరాలుగా తక్కువ వేతనాలకు పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు మంగ పండరి జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మాట భాస్కర్ నాయకులు రవిప్రసాద్, విజయ్ కుమార్ , తిరుపతి, మోహనా చారి, శ్రీనివాస్, చందర్,కృష్ణ ,బాలయ్య , సంజీవ,సునీత నవిత, కిషోర్ రాధిక అన్నపూర్ణ పుష్పలత పొచయ్య శ్రీకాంత్ భవాని అన్ని విభాగాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి



పురపాలక కేంద్రంలో శాంతినికేతన్ పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాలలో చిన్నారులు కృష్ణుని గోపిక వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో ఇట్లు కొట్టడం సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమలరెడ్డి శ్యామల సుధా సంధ్య లలిత శారద రవళిసంతోష రవళి అంకిత విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సంక్షేమ పథకాలు

- **అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

నవతెలంగాణ -భువనగిరిరూరల్



రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లాలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు జరుగుతున్నాయని జిల్లాఅదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు తెలిపారు.బుధవారం వివిధ రాష్ట్రాల నుండి కేంద్ర ప్రభుత్వానికి చెందిన 35 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం భారత దర్శన్ కార్యక్రమంలో జిల్లాల సందర్శనలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సమావేశ మందిరంలో వారికి అడిషనల్ రెవిన్యూ కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలును వివరించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో అధికారులు క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తున్నారని, తరచూ సమీక్షా సమావేశాల ద్వారా ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్ ద్వారా వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో 71 మీ సేవా కేంద్రాలు పనిచేస్తు న్నాయని, ప్రతి మండలంలో, అంతే కాకుండా మేజర్ గ్రామ పంచాయితీలలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు కుల, ఆదాయ, ఉద్యోగ, సదరన్, ఆధార్, సంక్షేమ పథకాలు తదితర శాఖల అనుసంధానంతో విస్తృత సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఎం సి హెచ్ ఆర్ డి ఫ్యాకల్టీ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శిఎండి.జహంగీర్**

నవతెలంగాణ - భువనగిరి



బీబీనగర్ మండల కేంద్రంలో ఉన్న ఏమ్స్ లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎయిమ్స్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించి రెండేండ్లు గడుస్తున్నా నేటికీ పూర్తి వైద్య సేవలు అందించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. జాతీయ వైద్య కళాశాలగా ఉన్న అన్ని రకాల వైద్య సేవలు అందించకపోవడం వల్ల మళ్లీ హైదరాబాద్ మహానగరానికి వెళ్లాల్సి వస్తుందన్నారు. బీబీనగర్ ఏమ్స్ లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందిస్తే యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా, జనగామ, సిద్దిపేట, చుట్టూ ఉన్న జిల్లాలో ప్రజలకు వైద్య సదుపాయాలు అందుతాయన్నారు. ఎయిమ్స్ ను బిజెపి ప్రభుత్వం ఎన్నికల ఎత్తుగడలో భాగంగా ప్రారంభించి వైద్య సేవలు పూర్తిగా అందించడం కోసం కనీస నిధులు కేటాయించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం ఆస్పత్రిలో నామమాత్రపు వైద్య సేవలు అందుతున్నాయని పేరుకే జిల్లా కేంద్రం ఆసుపత్రి తప్ప అన్ని రకాల వైద్య సేవలు అందించడం లేదన్నారు. మార్చురీలో శవాన్ని ఎలుకలు తినే పరిస్థితి జిల్లా కేంద్రం ఆసుపత్రిలో దాపురించిందని వారు అన్నారు. జిల్లా కేంద్రం ఆసుపత్రిని 300 పడకల ఆసుపత్రిగా మార్చి ప్రజలకు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, మండల కార్యదర్శిలు దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, పోతరాజు జహంగీర్, నాయకులు గడ్డం వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, బోడ భాగ్య, పల్లె మధుకృష్ణ, ఇర్లపల్లి ముత్యాలు, కొండ అశోక్, జలంధర్ పాల్గొన్నారు.

రజకుల ఆర్థికాభివృద్ధికి కృషి

- **తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్ కుమార్**



నవ తెలంగాణ-మోత్కూరు

రజకుల ఆర్థికాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. మోత్కూరు రజక సంఘం సభ్యులు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మర్రి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే కిశోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరగా వారికి పార్టీ కండువాలుకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నారన్నారు. మున్సిపల్ కేంద్రంలో రూ.2 కోట్లు మంజూరు చేసి హైటెక్ దోబీఘాట్ నిర్మాణం చేస్తుండటం పట్ల రజక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగాఉప్పలమ్మ గుడి మరమ్మతుల కోసం ఎమ్మెల్యే రూ.25 వేల ఆర్థిక సాయం అందజేశారు. పార్టీలో చేరిన వారిలో సంఘం కార్యదర్శి బొడ్డుపల్లి సర్వయ్య, ఉపాధ్యక్షుడు కూసంపల్లి పెద్ద నర్సయ్య బొడ్డుపల్లి యాకయ్య, వెలిమినేటి సంతోష్, కూసంపల్లి యాకయ్య, కూసంపల్లి ఉపేందర్, ఆమనగంటి సాయితదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కూసంపల్లి నర్సయ్య, బొడ్డుపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాజేష్

నవతెలంగాణ -ఆలేరుటౌన్



చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 5న నలగొండ పట్టణంలో జరిగిన చేనేత కార్మిక సంఘం రాష్ట్ర రెండో మహాసభలో ,ఆలేరు పట్టణానికి చెందిన చెన్న రాజేష్ ను చేనేత కార్మిక సంఘం, తెలంగాణ రాష్ట్ర, సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు బుధవారం తెలిపారు. చేనేత కార్మికులు సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం నిర్వహించాలని, వారి సమస్యల సాధన కోసం కార్మికులను సంఘటితం చేసి ప్రభుత్వం పై పోరాటం నిర్వహించాలని, అప్పుడే చేనేత కార్మికుల సమస్యలు తీరుతాయన్నారు.

మల్లయ్య ఆశయాలను కొనసాగిద్దాం

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి**

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం



అమరుల ఆశయాలు కొనసాగిస్తామని సిపిఐ(ఎం)యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గ్రామంలో నిర్వహించిన శిరగొని మల్లయ్య ద్వితీయ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శిరగోని మల్లయ్య పార్టీ కార్యక్రమాలకు చురుకుగా పాల్గొనేవారన్నారు. చిన్నతనం నుంచి పార్టీలో ఏ బాధ్యత అప్పజెప్పిన నమ్మకంగా పనిచేసేవారన్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 1996 నుండి 2007 వరకు పార్టీ పై, నిర్బంధం ఉన్నప్పుడు పార్టీ నాయకత్వానికి రక్షణ ఇవ్వడంలో ముందుండేవారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ కార్యదర్శి గుండు జంగయ్య,మండల కమిటీ సభ్యులు జనిగల నర్సింహా,ఉప్పల పెల్లి బాలక్రిష్ణ,గ్రామ శాఖ కార్యదర్శి గంగాదేవి బిక్షపతి, నాయకులు సుర్వి రమంజయ్యా, గుండు సుధాకర్, సిరగొని యాదమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు టౌన్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, స్వాతంత్ర్య సమరయోధులు, కల్లుగీత వృత్తిదారుల హక్కులు, సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన నల్లగొండ కి చెందిన భైరు మల్లయ్య సేవలు చిరస్మరణీయమని కలుగీత వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలో ఆయన మాట్లాడుతూ భైరు మల్లయ్యకు నివాళు లర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్, మొరిగాడి చంద్రశేఖర్, మురిగాడు మహేష్, మొరిగాడి. అజయ్, మరిగాడి. అశోక్, మొరిగాడి. ఆంజనేయులు, మొరిగాడి.రాజు, గనగాని . మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : స్వాతంత్ర్య సమరయోధులు, కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కామ్రేడ్ అమరజీవి భైరు మల్లయ్య మూడో వర్ధంతిని బుధవారం మండల కల్లుగీత కార్మికసంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరు కిష్టయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలం చెందిందన్నారు. ఈ నెల 22న కల్లుగీత కార్మికుల సమస్యలపై ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, మండల అధ్యక్షులు మారగోని అశోక్‌గౌడ్, మండలకార్యదర్శి అంతటి అశోక్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, ఉష్కాగుల శ్రీనివాస్, చింతకింది అంజయ్య, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, యాట ముత్యాలు, బోయ యాదయ్య, సాలయ్య పాల్గొన్నారు.

సాధాసీదగా మండల సర్వసభ్య సమావేశం



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అధ్యక్షులు తాడూరి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాధాసీదగా సాగింది. ఈ సందర్భంగా ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ 431 కోట్ల హెచ్ఎండిఏ నిధులు ఈ మండలాన్ని ఖర్చు చేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే ఈ నిధులను వేరే మండలాలకు వాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దకొండూరు పెద్ద కొండూరు సర్పంచి కాయతి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలకు అధికారులు ప్రోటోకాల్ పాటిస్తలేరని ఆవేదన వ్యక్తం చేశారు.పంతంగి సర్పంచ్ బాతరాజు సత్యం మాట్లాడుతూ మండల అధికారులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చెప్పుడు మాటలు విని గ్రామ సర్పంచ్ అయినా మాకు కనీస సమాచారమే ఇవ్వకుండ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలకు పిలవడం లేదని చెప్పారు. అల్లాపురం సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తులను సమగ్ర విచారణ జరిపి అందరికీ న్యాయం జరిగేటట్టు చూడాలన్నారు. తహసీల్దార్ హరికృష్ణ మాట్లాడుతూ రూరల్ గ్రామాలలో 1781 గృహలక్ష్మి దరఖాస్తులకు 297 మాత్రమే మంజూరయ్యాయని గృహలక్ష్మి పథకం అనేది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. మా మండలం నుండి 431 కోట్ల హెచ్ఎండిఏ నిధులు ఇతర మండలాలకు కేటాయిస్తున్నారని స్థానిక ప్రతిపక్ష పార్టీల సర్పంచ్లు, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. కొయ్యలగూడెం ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ మాట్లాడుతూ కొయ్యలగూడెం నుండి పీపల్ పహాడ్ వరకు రోడ్డు నిర్మాణం కోసం 56 లక్షలు మంజూరు అయ్యాయని రోడ్డు మాత్రం పూర్తి చేయలేదని చెప్పారు. ధర్మోజి గూడెం సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ మా గ్రామానికి మూడు గొర్ల యూనిట్లు వస్తే దానా కూడా వేరే వ్యక్తులకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,ఎంపీడీవో బి.సందీప్ కుమార్,మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్యపిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,స్థానిక సర్పంచులు,ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు

ఆయిల్ ఫాంసాగుతో రైతులకు లాభదాయకం

- **కంచర్ల రామకృష్ణారెడ్డి**

నవతెలంగాణ -వలిగొండరూరల్



ఆయిల్‌ఫాం సాగుతో అధిక లాభాలు ఉంటాయని, రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ఆయిల్ ఫామ్ పంటను సాగుచేసుకోవాలని బీఆర్ఎస్‌జిల్లా అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నెమిలకాల్వలో రైతు వంగాల వాసు గౌడ్ తన వ్యవసాయ క్షేత్రంలో చేపడుతున్న ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమానికి హాజరయ్యారు. మొక్కలను నాటిన అంతనం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఆయిల్ ఫామ్ మొక్కలు అందజేసి రైతులను ప్రోత్సహిస్తుందని, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్ ఫామ్ సాగును రైతులు సాగు చేసి ఆర్థిక అభ్యున్నతిసాధించాలని, ఒక్కసారి నాటితే 30 సంవత్సరాల వరకు రైతులు ఆదాయం పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఎండీ సురేందర్ రెడ్డి, ఓఎస్డి చంద్రమోహన్, ఆయిల్ ఫామ్ సలహాదారు రాజశేఖర్ రెడ్డి, విశ్రాంత జస్టీస్ వంగాల ఈశ్వరయ్య, సుర్కంటి వెంకట్ రెడ్డి, వంగాల బిక్షపతి, వంగాల వెంకన్న, ఎమ్మె లింగస్వామి,ప్రవీణ్‌కుమార్, పోలేపక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ గాయత్రి విద్యాసంస్థల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ గాయత్రి విద్యాసంస్థల్లో బుధవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గోపికలు, చిన్ని కృష్ణుల వేషధారణ, ఆటపాటలతో అలరించారు. అనంతరం ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డి, పాఠశాల ఇన్‌ఛార్జీ త్రిశీలాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు జర్నలిస్టు సంఘాలు కృషి చేయాలి

టీఎంకే జిల్లా అధ్యక్షులుయేలుగల కుమారస్వామి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆశయాప్తంగా పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు జర్నలిస్టు సంఘాలకు కృషి చేయాలని భువనగిరి జిల్లా టీఎంకె జేఎఫ్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు యేలుగల కుమారస్వామి జర్నలిస్ట్ యూనియన్లను కోరారు. తెలంగాణ మున్నూరు జర్నలిస్టు సంఘం విజయ ప్లీనరీ సమావేశం సికింద్రాబాద్లోని మహబూబ్ కళాశాలలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొత్త.లక్ష్మణ్, ఆధ్వర్యంలో నిర్వహించగా ఆయన హాజరై సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వాలు జర్నలిస్టుల హక్కుల వుల్లంగానకి పాల్పడుతున్నాయి అన్నారు.రానున్న రోజుల్లో ఇది మరింత తీవ్రతరం కానున్నది అన్నారు.జర్నలిస్టుల కొరకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ప్లీనరీ హాజరైన వారిలో టీఎంకె జేఎఫ్ రాష్ట్ర నాయకులు తుడి. జనార్దన్, శ్రీశైలం,గాదే.వెంకట్,మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుకందుల శ్రీనివాస్, ఆవుల సురేందర్, కందుల శ్రీనివాస్ సభ్యులు పాల్గొన్నారు

భార్యను కాపురానికి పంపడం లేదని...
అత్తను గొడ్డలితో నరికిన అల్లుడు

- **అత్త పరిస్థితి విషమం.. పోలీసుల అదుపులో అల్లుడు**

నవతెలంగాణ-మోత్కూరు



భార్యను కాపురానికి పంపడం లేదని అల్లుడు అత్తపై గొడ్డలితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉంది. ఈ సంఘటన మోత్కూరు మండలం రాగిబావి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... రాగిబావి గ్రామానికి చెందిన జక్కుల పెంటయ్య, పిచ్చమ్మలకు ఒక కొడుకు, ముగ్గురు కూతుళ్లు. చిన్న కూతురు వరమ్మను రామన్నపేటమండలం ఎన్నారం గ్రామానికి చెందిన నూక రమేష్ కు ఇచ్చి సుమారు 12 ఏళ్ల క్రితం వివాహం చేశారు. వారికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు. కాగా రమేష్ బతుకుదెరువు కోసం భార్యాపిల్లలతో హైదరాబాద్ లో ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో సుమారు 20 రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరిగి రమేష్ భార్య వరమ్మను కొట్టాడు. దీంతో వరమ్మ తల్లిగారి ఊరు రాగిబావికి వచ్చింది. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ పెట్టడంతో పెద్ద మనుషులు భార్యాభర్తలిద్దరికి సర్దిచెప్పి నాలుగైదు రోజులు పోయాక వరమ్మ హైదరాబాద్ వస్తుందని చెప్పడంతో రమేష్ వెళ్లిపోయాడు. భార్య తిరిగి రాకపోవడంతో అత్త పిచ్చమ్మనే తన భార్యను పంపడం లేదని అల్లుడు రమేష్ మంగళవారం అర్ధరాత్రి మద్యం సేవించి గ్రామానికి వచ్చాడు. మంచంలో నిద్రిస్తున్న అత్త పిచ్చమ్మపై గొడ్డలితో దాడి చేసి తలపై నరికాడు. తీవ్ర రక్తస్రావంతో ఆమె కేకలు వేయడంతో కుటుంబ సభ్యులు, ఇరుగు పొరుగు మేల్కొనడంతో రమేష్ అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన పిచ్చమ్మను కుటుంబ సభ్యులు చికిత్స కోసం 108లో భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి నుంచి హైదరాబాద్ మేడిపల్లిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అపస్మారకస్థితిలో ఉన్న ఆమె పరిస్థితి విషమంగానే ఉన్నట్టు తెలిసింది. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చి గ్రామంలో రమేష్ కోసం గాలించగా ఓ ఇంటి వద్ద దాక్కున్న అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మోత్కూరు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సిబ్బందితో సంఘటనా స్థలాన్ని సందర్శించి నిందితుడు రమేష్ ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్టు తెలిసింది.



యాదవులకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో సీట్లు కేటాయించాలి

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో సీట్లు కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్ కోరారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన యాదవ సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని పార్టీలు కూడా యాదవులకు సాముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు.రాబోయే ఎన్నికల్లో యాదవులు ఏ పార్టీ నుండి పోటీ చేసిన గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భరత యాదవ మహా సభ యూత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముఖ్యర్ల సతీష్ యాదవ్,డివిజన్ ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్ యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మెన్ మెడబోయిన కాటంరాజు ,నాయకులు యముడాల బాలరాజు యాదవ్ ,పేరబోయిన నరసింహులు యాదవ్ ,ఆకుల గణేష్ యాదవ్ ,యముడాల వెంకటేష్ యాదవ్ ,వల్లాల ఆంజనేయులు యాదవ్, బండ ప్రేమ్ యాదవ్ ,బండ శ్రీహరి యాదవ్ పాల్గొన్నారు.

మండల నూతన కమిటీ ఎన్నికల

మండల అధ్యక్షునిగా పసుల బాలయ్యను అఖిలభారత యాదవ మహాసభ నూతన మండల కమిటీ జిల్లా అధ్యక్షుడు చుక్కల సత్యం యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య ఆద్వర్యం లో ఎన్నుకున్నారు.మండల గౌరవ అధ్యక్షులుగా బండ రామస్వామి యాదవ్ ముఖ్యర్ల కొమురయ్య యాదవ్ ,మండల అధ్యక్షుడిగా పసుల బాలయ్య యాదవ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ముక్కెర్ల నరసింహ యాదవ్ ,ప్రధాన కార్యదర్శిగా శెట్టి మధు యాదవ్ ఉపాధ్యక్షులుగా సుక్కల ఉప్పలయ్య యాదవ్ ,చుక్కల నాగరాజ్ యాదవ్ యాదవ్ విద్యావంతుల వేదిక మండల అధ్యక్షులుగా ముఖ్యర్ల వెంకటేష్ యాదవ్ ఎన్నికయ్యారు.

దుష్ప్రచారాలతో సోషల్ మీడియాను ఉపయోగిస్తున్న బీజేపీ

- **సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు, ఐటీ వింగ్ రాష్ట్ర కన్వీనర్ ప్రవీణ్‌చంద్ర**

నవతెలంగాణ - భువనగిరి

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీప్రభుత్వం తను అధికారంలోకి రావడం కోసం సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాన్ని వాడుకుంటూ యువత మెదలలోకి తప్పుడు సందేశాన్ని వ్యాప్తి చేస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఐటీ వింగ్ రాష్ట్ర కన్వీనర్ ప్రవీణ్ చంద్ర అన్నారు.బుధవారం స్థానిక సుందరయ్య భవనంలో చే-భగత్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టడీ సర్కిల్లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎక్కువసార్లు ప్రచారం చేయడం వల్ల నేటి తరం యువత అదే నిజమని నమ్మి మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ మోసపూరిత సందేశాలను, సమాచారాన్ని ఎప్పటికప్పుడు యువకులు నిలదీయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడ్యుకేషన్ కమిటీ కన్వీనర్ మాటూరు బాలరాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, నాయకులు దయ్యాల నరసింహ, పోతరాజు జహంగీర్, తూటి వెంకటేష్, జలంధర్, బోడ భాగ్య, లలిత, సలీం, పాల్గొన్నారు.

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా మిర్యాల భాస్కర్

నవ తెలంగాణ - రామన్నపేట



తెలంగాణ చేనేత కార్మిక సంఘం రెండవ రాష్ట్ర మహాసభలు నలగొండ పట్టణంలో గల పద్మశాలి భవనంలో మంగళవారం నిర్వహించారు. ఈ మహాసభల్లో రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన సీనియర్ చేనేత నాయకుడు మిర్యాల భాస్కర్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఈయన గతంలో సింగిల్ విండో డైరెక్టర్‌గా ,సిరిపురం గ్రామ సర్పంచ్‌గా సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా, చేనేత సహకార సంఘం డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యతను బాధ్యతాయుతంగా చేపడుతూ చేనేత కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

పేద ప్రజలు ఏమి కొనలేని విధంగా, అధిక ధరలతో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నాయని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం, ఇచ్చిన అమలు చేయక పోగా,జీఎస్టీపేరుతో, నిత్యావసరాలైన, కూరగాయలు, ఉప్పు, పప్పు, పాలు లాంటి , వాటిపై పన్నులు వేసి, సామాన్య ప్రజలు ఏమి కొనలేని పరిస్థితి కల్పించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మంచాల మధు నెల కంటి జంగయ్య పురుషోత్తం రెడ్డి రాంరెడ్డి జంగారెడ్డి కోట జనార్దన్ రెడ్డి షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు .

తెలంగాణ బాలికల గిరిజన గురుకుల ప్రిన్సిపాల్‌గా నీలారాణి

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలకేంద్రంలోని తెలంగాణ బాలికల గిరిజన గురుకుల ఇన్చార్జి ప్రిన్సిపాల్‌గా పి.నీలారాణి బుధవారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ దుర్గభవానిపై పలు అవినీతి ఆరోపణలు రావడంతో సస్పెండయ్యారు.ఈ మేరకు బుధవారం ఇదే పాఠశాలలో పనిచేస్తున్న పీజీటీ మ్యాథ్స్ టీచర్ నీలారాణీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆమెను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నీలారాణి మాట్లాడుతూ సొసైటీ నిర్ణయాలు అమలు చేస్తూ టీచింగ్, నాన్ టీచింగ్,తల్లిదండ్రుల కమిటీల అందరి సహాయ సహకారాలతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, జీవిత ,సరిత, కిరణ్మయి, రజిని ,భవాని, స్వరూప, రమాదేవి, నాగరాణి ,మంజుల, వసంత, లావణ్య స్వాతి, వెంకటేశ్వర్లు ,వేణు ,సలీం, వీరయ్య, బిచ్చ ,రవి, జోగ్య, ప్రవళిక, పిడి తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ బీఆర్ఎస్‌దే

నవతెలంగాణ -ఆలేరు రూరల్

ఎవర ఎన్ని ట్రిక్కులు చేసిన ముచ్చటగా మూడవసారి ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు తధ్యమని,హ్యాట్రిక్ సాధిస్తుందని గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి అన్నారు .బుధవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలేరును అభివృద్ధి చేసినాం కాబట్టి ఓట్లు అడుగుతామని వేరే వాళ్ళు అబద్ధాలాడుతూ ఓట్లు అడుగుతారని తెలిపారు. ఎంతమంది ఎన్ని డ్రామాలు ఆడినా ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి మూడోసారి విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, పాల సెంటర్ చైర్మన్ దారా సురేష్ ,యువజన విభాగం మండల అధ్యక్షుడు కృష్ణ ,ఉపాధ్యక్షుడు మధు తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి అంగన్వాడీల నిరవధిక సమ్మె

- ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్
- నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరవుతున్న అంగన్వాడీలు
- కేంద్రాలు మూసివేసి సమ్మెలో దిగనున్న అంగన్వాడీలు
- ఇప్పటికే అధికారులకు సమ్మె నోటీసులను అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

45 ఏండ్లుగా ఐసీడీఎస్ లో పనిచేస్తూ పేద ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్వాడీ ఉద్యోగుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అధికంగా ఉన్నారు. కనీస వేతనం అమలు చేయాలని పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని అంగన్వాడీలు ఇప్పటికే అనేకమార్లు ఆందోళనలు చేశారు. పక్కనే ఉన్న తమిళనాడు పాండిచ్చేరి, కర్ణాటక రాష్ట్రాలలో మాదిరిగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం రాష్ట్రంలో మాదిరిగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కర్ణాటక రాష్ట్రంలో మాదిరిగా గ్రాడ్యుటి చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. గతంలో అనేకమార్లు ఆందోళన చేయగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతున్నారు. సమస్యలపై ఆగస్టు 18న అంగన్వాడి సంఘాలతో ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ జయం సమావేశం నిర్వహించి కొన్ని హామీలు ఇచ్చారు కానీ ఆగస్టు 25న ఇచ్చిన హామీలకు భిన్నంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు లక్ష రూపాయలు, ఆయాకు 50 వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో అంగన్వాడి ఉద్యోగులు అసంతృప్తికి లోనయ్యారు. ఇచ్చిన హామీలు అమలుతోపాటు సమస్యను పరిష్కరించాలని ఈ నెల 11 నుండి అంగన్వాడీలు సమ్మె బాట పట్టనున్నారు. ఇప్పటికే అంగన్వాడీ ఉద్యోగులు సంబంధిత పీడీ, సీడీపీఓ, సూపర్వైజర్ల, తాహసీదారులకు సమ్మె నోటీసులు అందజేశారు. ఈనెల 1 నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతూ నిరసన తెలుపుతున్నారు. పదో తేదీలోపు సమస్యలను పరిష్కరించకపోతే 11వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపట్టనున్నారు. అంగన్వాడీల సమ్మెకుసీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, ఇతర కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి.

149 ప్రాజెక్టులు....71 వేల మంది సిబ్బంది

తెలంగాణలో అన్ని జిల్లాలో అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి... రాష్ట్ర వ్యాప్తంగా 149 ఐసిడిఎస్ ప్రాజెక్టులు ఉండగా మొత్తం 35,700 సెంటర్లు ఉన్నాయి. ఇందులో 3989 మిని అంగన్వాడీ సెంటర్లు ఉన్నాయి. సుమారు 71,400 మంది టీచర్లు, ఆయాలు పని చేస్తున్నారు.. వీటి పరిధిలో గర్భిణీలు, బాలింతలు 4,57,643 మంది, ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల వయసు గల పిల్లలు 10,34,562 మంది, మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల 6,67,783 మంది పిల్లలు ఉన్నారు. వీరందరికి వర్కర్స్ సేవలు అందిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 18 ప్రాజెక్టులు ఉండగా 4203 సెంటర్లు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 4400 మంది వర్కర్లు పని చేస్తున్నారు......

డిమాండ్స్ ఇవే...

అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి



అంగన్వాడిలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించి, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలి.

ఆన్లైన్ నమోదు పేరిట సెల్ఫోన్ల విధానాన్ని రద్దు చేయాలి.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాడ్యుటి చెల్లించాలి.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్కు 10 లక్షలు హెల్పరకు ఐదు లక్షలు చెల్లించాలి.

వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలి.

ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలి.

గత నిబంధనల ప్రకారం ఎస్ఎస్సి అర్హతతో హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి.

సీనియార్టీని బట్టి వేతనంలో వ్యత్యాసం ఉండాలి ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలి.

బిఎల్ఓ డ్యూటీలు రద్దు, చేయాలి. ఐసిడిఎస్ కు సంబంధం లేని పనులను చేయించకూడదు.

మినీ అంగన్వాడి సెంటర్లను మెయిన్ సెంట్రల్ గా గుర్తిస్తూ ప్రకటించిన సర్క్యులర్ వెంటనే జారీ చేయాలి.

ఐసీడీఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి పక్క భవనాలు, మౌలిక వసతులు కల్పించాలి.

2018 అక్టోబర్లో కేంద్రం పెంచిన వేతనం అంగన్వాడీ టీచర్లకు 1500 హెల్పర్ కు 750లు మినీ వర్కర్లకు ?1250 రాష్ట్ర ప్రభుత్వం ఏరియాస్‌తో సహా చెల్లించాలి.

2017 నుండి టీఏ,డీఏ ఇంక్రిమెంట్, ఇన్‌చార్జి అలవెన్స్ బకాయిలు మొత్తం చెల్లించాలి. దీనికి సరిపడా బడ్జెట్లో వెంటనే రిలీజ్ చేయాలి.

ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఈ సమస్య పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలి.

ఆరోగ్య లక్ష్మి మెనూ చార్జీలు పిల్లలకు ఐదు రూపాయలకు, గర్భిణీ బాలింతలకు ?10 ఇవ్వాలి. డబుల్ సిలిండర్ అని కేంద్రాలకు ఇవ్వాలి.

ఎన్ హెచ్‌టిఎస్‌ఈసిసి ఈ యాప్ ను పూర్తిగా రద్దు చేయాలి. కేవలం పోషణ్ ట్రాక్టర్ మాత్రమే కొనసాగించాలి. ఆన్లైన్ పని చేయడానికి వీలుగా ఐప్యాడ్ అంగన్వాడి ఉద్యోగులకు ఇవ్వాలి.

అంగన్వాడి ఉద్యోగులకు ఆసరా, కళ్యాణ్ లక్ష్మీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని అమలు చేయాలి.

పెండింగ్లో ఉన్న పిఆర్సి ఏరియాస్ ను వెంటనే చెల్లించాలి

అంగన్వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలి వేతనంతో కూడిన మెడికల్ సెలవులు అమలు చేయాలి.

కేంద్రాలలో నిర్వహించే ఈవెంట్లుకు 250 నుంచి 2000 కు పెంచాలి.

అంగన్వాడి ఉద్యోగులకు మట్టి ఖర్చుల 50వేలు చెల్లించాలి.

మూడు సంవత్సరాల రేషన్ షాప్ ట్రాన్స్పోర్ట్ చార్జీలను చెల్లించాలి.

మదర్స్ కమిటీలకు చైర్మన్గా తల్లులను మాత్రమే నియమించాలి. గ్రామ సర్పంచులను వార్డు కౌన్సిలర్లను చైర్మన్ గా నియామకం చేసే పద్ధతిని వెంటనే ఉపసంహరించుకోవాలి.

ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ఇవ్వాలి.

జీవో నెంబర్ 14, 19, 8 లను వెంటనే సవరించాలి.

సెంటర్ల అద్దెలను అంగన్వాడీ టీచర్ అకౌంట్లోనే వేయాలి. కొతలతో సంబంధం లేకుండా మొత్తం చెల్లించాలి.

లి జిపిఎస్సి యాప్ ను రద్దు చేయాలి. రోజుకు మూడుసార్లు ఫోటోలు పెట్టే విధానాన్ని వెనక్కి తీసుకోవాలి.

పీహెచ్సీలలో వంట చేసే విధానాన్ని రద్దు చేయాలి.

ఐదు సంవత్సరాలలోపు పిల్లలను చేర్చుకోవద్దని ప్రైవేట్ పాఠశాలలకు ఉత్తర్వులు జారీ చేయాలి.

సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమం
-బొందు పార్వతి
అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి



అంగన్వాడి సమస్యలను పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలు చేస్తాం. ఇప్పటికే అనేక దఫాల వారీగా ఉద్యమాలు చేశాం. గతంలో ప్రభుత్వం, మంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. దాని అమలు కోసం ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మె చేయబడుతున్నాం. ఇప్పటికే సంబంధిత అధికారులకు సమ్మె నోటీసును అందజేశాం. ప్రస్తుతం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతున్నాం. ఈనెల పది లోగ సమస్యలను పరిష్కరించాలి. లేకపోతే 11 నుంచి నిరవధిక సమ్మె చేపడుతాం. సమ్మెలో అంగన్వాడీ ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలి

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి: తుడి అరుణ
అంగన్వాడీ టీచర్, మిర్యాలగూడ



ఎన్నో ఏళ్లుగా అంగన్వాడి వ్యవస్థలో సేవలు అందిస్తున్నాం. అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. తక్షణమే క్రమబద్ధీకరించాలి. చేసిన పనికి సమాన వేతనం అందే విధంగా కనీసం 26వేలు వేతనం ఇవ్వాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి. అంగన్వాడీలపై పనిభారం తగ్గించాలి. ప్రజా ప్రతినిధుల పెత్తనాన్ని అరికట్టాలి. పెండింగ్ సమస్యలను పరిష్కరించి అంగన్వాడీలకు న్యాయం చేయాలి.



కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టు, వైటీడీఏ భూసేకరణ పనులను వేగవంతం చేయాలి

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో గల కాళేశ్వరం ప్రాజెక్టు, దేవాదుల ప్రాజెక్టు, యాదగిరిగుట్ట డెవలప్‌మెంట్ పనులకు సంబంధించిన భూసేకరణ పై జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి బుధవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాల్లో అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. చివరి సమీక్షా సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు, భూమి నష్ట పరిహారం పంపిణీ వేగవంతం చేయాలని భూసేకరణ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం లో మునిగిపోతున్న తిమ్మాపూర్, లప్ప నాయక్ తండా , చోక్ల నాయక్ తండాల కు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఇళ్ల స్థలాల గుర్తింపు, పట్టాల పంపిణీ అంశాలపై చర్చించారు. రివ్యూ మీటింగ్లో పాకేజ్-14, 15 , 16 ప్రాజెక్టు కెనల్స్ భూసేకరణ కూడా వేగవంతం చేయలని ఎస్ డి సి ని ఆదేశించారు. ఈ రివ్యూ మీటింగ్ లో ప్రాజెక్టు ఎస్ఈ శ్రీనివాస్ , ఆర్డీఓ అమరేందర్, ఈఈ ఖుర్షీద్ , ఎస్ డి సి శేఖర్ రెడ్డి, నాగలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.



పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తెలిపారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని 16వ వార్డులో రూ.50లక్షలతో 1వ వార్డు నుంచి 20వ వార్డు వరకు మిషన్ భగీరథ పైపు లైన్ వల్ల పాడైన సీసీ రోడ్డు మరమ్మతుల పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతిలో భాగంగా అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,వైస్‌చైర్మన్ రహత్ అలీ, కౌన్సిలర్లు పొన్నబోయిన సైదులు,మహమ్మద్ రైస్, కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ, గార్లపాటి దామోదర్,జనీబాబా,బురన్,బిష్వ చారి,పొట్టమధు,అఫ్రోజ్,అజీమ్, జమీర్,జకీర్, వేముల కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.



ఆరోపణలు చేసేముందు ఆత్మ విమర్శ చేసుకోవాలి

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

తప్పుడు ఆరోపణలు చేసేముందు ఆంగోత్ భగవాన్‌నాయక్ ఆత్మ విమర్శ చేసుకోవాలని ఎంపీటీసీ ఆంగోత్ అమ్మి లచ్చీరాంనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రంగూండ్ల ఎంపీటీసీ అమ్మీ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ ఎంపీటీసీల సమావేశంలో ఆమె మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడు తున్న నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్‌పై తప్పుడు ఆరోపణలు చేసే ముందు తను ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలో ఉండి ఎమ్మెల్యేగా నోముల నరసింహయ్య గెలిచిన తర్వాత బీఆర్ఎస్‌లోకి నువ్వు చేరితే నిన్ను గౌరవించి నీకు , మీ అమ్మ ఆమ్లి నైన నాకు అయన ఒకే ఇంట్లో ఇద్దరికీ ఎంపీటీసీ టికెట్ ఇచ్చి గెలిచి తర్వాత సీనియర్లను కాదని నిన్ను ఎంపీపీని చేస్తే ఆ విశ్వాసం మరిచిఆ కుటుంబం మీద అలాంటి ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.నీవు ఏనాడైనా నిన్ను గెలిపించిన నాయకునితండా ఎంపీటీసీ పరిధిలోని కార్యకర్తలకు కనీస విలువలు ఇచ్చావా అని ప్రశ్నించారు. ఏదో కొన్ని పార్టీలు చెత్త యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూలు ఇస్తూ ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు.పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను ఎండగడతామని, మీ తీరు మార్చుకోవాలని మండలంలోని ఎంపీటీసీలమంతా ఏకగ్రీవంగా తీర్మానించుకున్నామన్నారు.ఈ సమావేశంలో మండలఅధ్యక్షులు పిడిగం నాగయ్య,ఎంపీటీసీలు పెదమామ కాశయ్య,బాసిరెడ్డి భార్గవి శ్రీనివాసరెడ్డి, జాటావత్ సుజాత పాండునాయక్,రమావత్ స్వాతి, సభావత్ రాకేష్, మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి తిరుమల్,గరికనట్ తండా సర్పంచ్ బిచ్చ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులుషాగం అంజిరెడ్డి,యూత్ అధ్యక్షులు జటావత్ రమేష్‌నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బూడిద హరికృష్ణ, రైతు సమన్వయ అధ్యక్షులు పగడాల పెద్దిరాజు, నాయకుని తండా గ్రామ శాఖ అధ్యక్షులు మేరావత్ శ్రీను,పాండునాయక్, మేరవాత్ రవి, వెంకట్‌రామ్, గోవింద్, రాజమాల్, విక్రమ్, సంగ్య అకాష్ పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలకు భారీ బందోబస్తు

- రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్.చౌహాన్

భువనగిరి రూరల్ :ఈ నెల 18వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్.చౌహాన్ అన్నారు. బుధవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో భద్రతా ఏర్పాట్లపై డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, అన్ని పోలీస్టేషన్ ల ఎస్ హెచ్‌ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. గణేష్ నిమజ్జనం ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేయాలన్నారు. ప్రజలు, భక్తులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు మరమ్మతు పనులు, శానిటైజేషన్ పనులను చేపట్టాలన్నారు.

రోడ్డు నిర్మాణ పనులను పండగలోపే పూర్తి కావాలి



- మున్సిపల్ కమిషనర్ కె.వి.రమణచారి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

వినాయక చవితికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కెవి.రమణాచారి సంబంధిత సిబ్బందికి సూచించారు. బుధవారం నల్లగొండ పట్టణం ఓల్డ్ సిటీ లోని వార్డ్ నెంబర్ 12 లో గల ఒకటవ నెంబర్ విగ్రహం వద్ద ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నలగొండ పట్టణ లో విగ్రహాలను ప్రతిష్టించే ప్రాంతాలలో తగినంత నీటి సరఫరా చేయాలని,వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాన్ని చదును చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. వన్ టౌన్ నుండి ఈద్గా వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయన్నారు. వినాయక చవితి పండగ లోపు మిగతా రోడ్డు, డ్రెయినేజీ పనులను పూర్తి చేసి ప్రారంభానికి ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పరిశీలించిన కమిషనర్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు.ఐటీ టవర్ పక్కన నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులను ఈనెల 10వ తేదీలోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు 12 వార్డ్ కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, 28 వార్డ్ కౌన్సిలర్ ఎడ్ల శీను, మున్సిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, ఏసీపీ నాగిరెడ్డి, ఎఈ లు దిలీప్, ప్రవీణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు శంకర్, నాగరాజు, ఒకటో నెంబర్ విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే.. సుందరయ్యనగర్‌లో ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ

- పేదలకు పట్టాలు పంపిణీ చేసిన మంత్రికి ధన్యవాదాలు
- పార్టీజిల్లాకార్యదర్శివర్గసభ్యులు కోటగోపి

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని సుందరయ్యనగర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఏండ్ల తరబడిగా సాగిన పోరాట ఫలితంగానే నేడు మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు.బుధవారం స్థానిక సుందరయ్య నగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల ఇళ్ల స్థలాల కోసం పార్టీ అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు.2005లో అప్పటి ఎమ్మెల్యే వేదాస్ వెంకయ్య చేతుల మీదుగా 250 మందికి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.నాటినుండి ఇంకా రాని పేదలు పార్టీ ఆధ్వర్యంలో అక్కడే గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 58 కింద దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వగా రెండుసార్లు దరఖాస్తు చేసుకున్న పేదలకు నేడు మంత్రి పట్టాలిచ్చారన్నారు.పట్టాలు పంపిణీ చేసిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో టూ టౌన్ కార్యదర్శి బత్తుల వెంకన్న, శాఖ కార్యదర్శి మొకర్ల వెంకన్న, శాఖ సభ్యులు నగిరె వెంకన్నమదార్, మైసయ్య, రామతార,రేణుక, పార్వతమ్మ, అనసూర్యలక్ష్మమ్మ,సైదులు,బిక్కు,కమలమ్మ,దనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటా



- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా నిలుస్తాను అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త మునీర్ , 200 యువకులు పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు.పార్టీలోకి చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే తమ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువకులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం జోస్యం చెప్పారు.అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు.పార్టీలో చేరిన వారు నజీర్, వినోద్, సాయి, అంజి, నారాయణ,యువ నాయకులు షేక్ మునీర్ తో పాటు 200 మంది కార్యకర్తలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణఅధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, నాయకులు కట్ట సతీష్, స్థానిక కౌన్సిలర్ జ్యోతి శ్రీనివాసయాదవ్, నాయకులు బత్తుల ఉపేందర్ పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని వినతి



మిర్యాలగూడరూరల్: మండలంలోని జంకుతండాలో గల సర్వేనెంబర్ 45 లో గిరిజనుల మైన మాకు పట్టాభూమి ఉండడంతో పాటు సర్వేనెంబర్ 65 లో గల ప్రభుత్వ భూమిలో గత 40 సంవత్సరాల నుండి గడ్డివాములు పెంటదిబ్బలు వేసుకొని ఉంటున్నామని ఆ పట్టా ప్రభుత్వ భూమిలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అక్రమంగా ఐదు గుంటల భూమిని పట్టా చేయించుకుని ఆక్రమిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని జంకుతండా గ్రామస్తుడు మాలావత్ బాలోజీనాయక్ బుధవారం నల్గొండలో కలెక్టర్ కర్ణన్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టా ప్రభుత్వ భూమిని గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం పేరుతో ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎటువంటి నోటీసులు అందించకుండా బలవంతంగా గడ్డివాములు తొలగించి పోలీసు బందోబస్తుతో బలవంతంగా భూముల ఆక్రమణలకు పాల్పడుతున్నారని అన్నారు. సర్వే నెంబర్ 45లో ఉన్న ఎనిమిది మంది పట్టాదారుల భూములను గుర్తించేంతవరకు ఎటువంటి పట్టా చేయరాదని, ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని, ఇటీవల అక్రమంగా చేసిన పట్టాను సైతం రద్దు చేయాలని ఆయన కలెక్టర్ ను కోరారు.

కులవృత్తులకు చేయుతతో ఉపాధికి మెరుగులు

నవతెలంగాణ-నూతనకల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కుల వృత్తుల చేయుత కార్యక్రమంతో కుల వృత్తులకు మెరైందని తుంగతుర్తి శాసనసభ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ మండల బుధవారం తిరుమలగిరి మండల కేంద్రంలో తన క్యాంప్ కార్యాలయంలో మండలపరిధి లోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన లబ్దిదారులు గడ్డం యాదగిరి, కూసు నాగరాజు, బౌరోజు వీరాచారిలకు ఎమ్మెల్యే లక్ష రూపాయల చెక్కులు అందజేశారు కులవృత్తులకు చేయూత పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న సర్పంచ్లు కొంపల్లి రాంరెడ్డి టిఆర్ఎస్ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలుగౌడ్, నాయకులు బానాల సత్యనారాయణరెడ్డి, పులుసులింగమల్లయ్య, బత్తుల విజయ్,బాణాల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



జయరాంతండాలో మెడికల్ క్యాంపు

పెద్దవూర: మండలంలోని జయరాం తండాలో బుధవారం డెంగ్యూ కేసుల నిర్ధారణ కొరకు మెడికల్ క్యాంపు మండల వైద్యాధికారి డాక్టర్ నాగేష్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు మండల ఎంపిడిఓ రమేష్ దీన్ దయా ల్ ప్రారంభించారు.ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ తండాలో జ్వరాలు వస్తుందడం తో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పీహెచ్ఓ శ్రీనివాస్, సర్పంచ్ దీపా చిన్న నాయక్, ఎంపిటిసి శ్రీరాములు,ఉపసర్పంచ్ హాంస్లీ,అంగన్వాడి సూపర్వైజర్ వెంకయమ్మ,మెడికల్ సూపర్వైజర్ శ్రీనివాస్,ఏ ఎన్ ఎం విజయలక్ష్మి, ఎంపిహెచ్ శ్రీను, ఉమేష్, ప్రవీణ్ ,రంజిత్, అంగన్వాడి టీచర్ పద్మలత, ఆశ వర్కర్లు మెడికల్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట రూరల్

ఆత్మకూరు మండలం, సింగారం, మురిపిరాల గ్రామల నుండి, తుర్కపల్లి మండలం సీఎం కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రి నుండి సుమారు 300 మంది బిఆరెస్, బీజేపీ పార్టీల నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ లోకి చేరినవారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో, ఆలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లోకి చేరుతున్నామని ప్రతి ఒక్కరం సైనికుల్లా లాగా పనిచేసి బీర్ల ఐలయ్యని ఆలేరు ఎమ్మెల్యే గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

పాల ఉత్పత్తుల కేంద్రం సీజ్

నవతెలంగాణ- కేతపల్లి

కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామ పంచాయతీ శివారులో 65వ నెంబర్ జాతీయ రహదారికి సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా నడుపుతున్న వి ఎస్ ఆర్ మిల్క్ ప్రొడక్ట్ పరిశ్రమను జిల్లా ఆహార ఉత్పత్తుల సేఫ్టీ అధికారులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సీజ్ చేశారు. వి ఎస్‌ఆర్ పాల ఉత్పత్తుల కేంద్రానికి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేవని ఇక్కడ తయారవుతున్న పెరుగు, వెన్న ,పాలను మరో కంపెనీ పేరుతో ముద్రించి విక్రయిస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ పరిశ్రమకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో సీజ్ చేస్తున్నామని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి జ్యోతిర్మయి చెప్పారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం సిఐ రాఘవరావు, కేతేపల్లి తాసిల్దార్ ఎన్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం చేసేది ఎలా...?

- మోకాలు లోతు గుంతలు ..! కుంటలను తలపిస్తున్న రోడ్డు
- ప్రాణాల పోతున్నాయి మహాప్రభు పట్టించుకోండి
- వాహనదారులు అందమరిస్తే అంతే సంగతులు

నవతెలంగాణ -మునుగోడు

మునుగోడు మండలంలోని కొంపెల్లి గ్రామంనుండి కల్వకుంట్ల , కొండాపురం గ్రామాలకు వెళ్లే రహదారి మోకాళ్ల లోతు గుంతల మయంగా మారడంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేస్తున్నారు. గత జూన్ నెలలో కొంపెల్లి నుండి కొండాపురం వరకు రోడ్డు పునరుద్ధరణ కోసం ఎంఆర్ఆర్ నిధులనుండి మంజూరైన పనులకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు కానీ మరమతులు చేసేందుకు టెండర్లు ముందుకు రాకపోవడంతో రోడ్డంతా చెరుకు పడితే చిత్తడే చందంగా తయారైంది. వర్షాలు కురిసిన సమయంలో గుంతలలో నీరు నిలబడడంతో గుంతలన్ని బురద మయంగా మారి ప్రయాణికులు అర్ రహదారిగుంట ప్రయాణం చేయాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు . నల్గొండ నుండి మునుగోడు మీదుగా చౌటుప్పల్ కి వెళ్లే రహదారి డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టిన నుండి చండూరు , నాంపల్లి , మర్రిగూడెం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు చౌటుప్పల్ , నల్లగొండ కు వెళ్లేందుకు ఈ రహదారి అణువుగా ఉండడంతో నిత్యం వందలాది మంది ఈ రహదారి గుంట రవాణా చేస్తూ ఉంటారు . ప్రధానంగా కల్వకుంట్ల గ్రామం నుండి విద్యనభ్యసించేందుకు వెళ్లే విద్యార్థులు , వివిధ అవసరాలకు కోసం వెళ్లే ప్రజలు ఈ రహదారి గుంట ప్రయాణం చేసేందుకు జరుపుతున్నారు . ఈ గుంతల రహదారి పైన రాత్రి సమయంలో ప్రయాణం చేయాలంటే చేసేది ఎలా అని కల్వకుంట్ల గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు..?ఇప్పటికైనా అధికారులు , ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మతులను చేయాలని వాహనాదారులు ప్రయాణికులు రైతులు, కల్వకుంట్ల , కొంపెల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.



ప్రాణాన్ని అరిచేతులో పట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి
పరికుప్పల ముత్యాలు కల్వకుంట్ల



మా కల్వకుంట్ల గ్రామం నుండి ఇటు మునుగోడుకు పోవాలన్న , చండూరు మండలం కుపోవాలన్న రోడ్డంతా అడుగడుగునా మోకాలోతు గుంతలు ఏర్పడడంతో ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని భయానికి ప్రాణాన్ని అరిచేతులు పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది . మా గ్రామం నుండి ప్రజలు విద్యార్థులు రోడ్డు మంచిగా లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు . ఇప్పటికే చాలామందికి ఈ గుంతలలో ప్రమాదాలు జరిగి మంచాలకే పరిమితమయ్యారు . ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకోని రోడ్డు మరమ్మతులను చేయించాలి.

శంకుస్థాపన చేయడమేనా .. మరమ్మతులు చేసేది ఎప్పుడు ..?
పేరు జాల వెంకన్న యాదవ్ కొంపెల్లి సర్పంచ్ ..



ఈ ఏడాది జూన్ నెలలో కొండాపురం నుండి కొంపెల్లి వరకు రోడ్డు మరమ్మతుల కోసం ఎమ్ ఆర్ ఆర్ నుండి మంజూరైన నిధులకు పనులను ప్రారంభించేందుకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు కానీ రోడ్డు మరమ్మతుల పనులు ప్రారంభం కాకపోవడంతో ఈ రహదారి గుంట రాకపోకలు జరపాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు . తక్షణమే అధికారులు టెండర్లను పిలిచి రోడ్డు మరమ్మత్తుల పనులను ప్రారంభించాలి .

ఉద్యమ సూరీడు వైఆర్‌కె రెడ్డి

- ఆయన భవిష్యత్తు ఉద్యమాలకు స్ఫూర్తి
- సీఐటీయూలో ప్రముఖ పాత్ర
- ఆర్టీసీ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ -నల్గొండకలెక్టరేట్

సీఐటీయూ సీనియర్ నాయకులు, ఉద్యమ సూరీడు యానాల రామకృష్ణారెడ్డి (వై ఆర్ కె) మరణం తీరనిలోటని, ఆయన మరణం పట్ల ఆ సంఘం జిల్లా కమిటీ సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ కార్మికులపై పడిన భారాలు, వేతనాల పోరాటాలలో, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడంలో అనేక ఉద్యమాలలో సమరశీల పోరాటాలు చేశారని గుర్తు చేశారు. నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, ఆర్టీసీ పరిరక్షణ కోసం పోరాడారని పేర్కొన్నారు. ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఎఫ్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా రీజినల్ అధ్యక్ష కార్యదర్శులుగా, ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, సిఐటియు జిల్లా కోశాధికారిగా పని చేశారని, సిఐటియు లో కూడా ప్రముఖ పాత్ర పోషించారన్నారు. జిల్లా సిఐటియు కేంద్రంలో సిఐటియు కార్యాలయం నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయడంలో ప్రముఖ పాత్ర వహించాడని తెలిపారు. నాటి నుండి నేటి వరకు, తుది శ్వాస విడిచే వరకు సిఐటియు తోనే ఉన్నారని, ఆయన జ్ఞాపకాలను నెమరువేస్తూ ఆయన స్ఫూర్తితో రాబోయే కాలంలో భవిష్యత్తు ఉద్యమాలకు శ్రీ కారం చుట్టాలన్నారు. వై ఆర్ కె రెడ్డి వామపక్ష ఉద్యమాలలో కూడా పనిచేశారని కార్మికుల హక్కుల కోసం, వారి ఆశయాల సాధన కోసం పనిచేశారని, భౌతికంగా నేడు మన మధ్య నుండి దూరం కావడం బాధాకరమైన విషయం అని పేర్కొన్నారు. తన జ్ఞాపకాలను కార్మికులకు పంచిన ఘనత వై ఆర్ కె రెడ్డి కే దక్కుతుందన్నారు. ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్టిసి ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించి మొట్టమొదటిసారిగా ఎన్నికలకు గుర్తింపు తెచ్చారని, అంతేకాకుండా ఎస్ డబ్ల్యూ ఎఫ్ గెలుపొందేందుకు కృషి చేశారని తెలిపారు. వై ఆర్ కె రెడ్డి నేపధ్యం అంతా కూడా ఉద్యమాల వైపేనని, ఆయన నిరంతరం అన్యాయాలు, దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. ఆయన మరణం తీరని లోటని, ఆయన మన ముందు ఉంచిన ఆశయాల కోసం కంకణ బదులు కావాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తదితరులు సంతాపం తెలిపారు.

ప్రాజెక్టులు కట్టిన ఘనత కాంగ్రెస్ దే

- ప్రజా చైతన్య యాత్రలో చలమల్ల

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలో కట్టినవేనని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మునుగోడు ప్రజల గోడు వినడానికి గడప గడపకు కాంగ్రెస్ అనే పేరుతో ఆగస్టు 20న చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర బుధవారం మండలంలోని గుజ్జ, బోడమర్లగడ్డ, వంల్లా రెడ్డి గూడెం, ఎర్రగుంట, గొల్లగూడెం,అల్లం దేవి చెరువు, నాగం వారి గూడెం గుడిమల్కాపురం గ్రామాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో కృష్ణారెడ్డి మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గం లో గత 18 రోజులుగా చేపడుతున్న ప్రజా చైతన్య యాత్రకు అపూర్వ స్పందన ఉందన్నారు.నేటితో 94 గ్రామాలను పర్యటించినట్లు తెలిపారు. తాను పర్యటించిన గ్రామాల్లో ప్రజలు రోడ్డు సౌకర్యం లేక మంచినీళ్ల రాక సొంత ఇండ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.తను ఎమ్మెల్యేగా గెలిచాక ప్రతి ఊరికి యుద్ధ ప్రాతిపదికన రోడ్ల నిర్మిస్తానన్నారు. మునుగోడు అభివృద్ధి కోసమే కానీ రాజకీయాల్లోకి వచ్చానన్నారు.అందుకు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చలమల నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్,మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి, కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుకుల బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, నాయకులు వీరమల్ల స్వామి,నర్రి రాజు, బండ నవీన్,నరి ఐలయ్య, శివలీల,పందుల రాములు, జినుకల శ్రీను,జ్యోతి,జిలకర మారయ్య తదితరులు పాల్గొన్నారు.

దుప్పెల్లి గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటా

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీతా మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- వలిగొండ రూరల్



దుప్పెల్లి గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీతా మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం దుప్పెల్లి గ్రామంలో ఆమె పర్యటించి 30 లక్షల రూపాయల ఎంజి ఎన్ఆర్జిఎస్ నిధులతో చేపట్టనున్నసీసీ రోడ్డు నిర్మాణ పనులు, ముదిరాజ్ కమ్యూటి హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం, 5 లక్షలతో నిర్మించిన బీసీకమ్యూనిటి హాల్, యాదవ సంఘం భవనాన్ని ప్రారంభించి, తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శమని, ముఖ్యమంత్రి కేసిఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, దుప్పెల్లి ప్రజలను గుండెల్లోపెట్టుకొని అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించి దుప్పెల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, మన ఊరు మన బడికార్యక్రమంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం చేయనున్నట్లు, అర్హులైనందరికి గృహలక్ష్మి పథకం అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పల్సం అండాలు నర్సింహ, మండల రైతుబంధు సమితి కన్వీనర్ పనుమటి మమత నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, ఆత్మకూర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, గోరేగోరే బిక్షపతి, కావటి ఉప్పలయ్య, ఎమ్మె లింగస్వామి, కన్నెబోయిన రాజేశ్వర్, కట్టెల నర్సయ్య, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- వారికి పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక సౌకర్యాలు
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఓటు హక్కు ఉన్న ధివ్యాం గులు తమ ఓటు హక్కును ఎన్నికలలో వినియోగించుకోవాలని,ఓటర్ నమోదు కానీ వారు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్ అన్నారు. భారత ఎన్నికల సంఘం దివ్యాంగులకు ఉచిత రవాణా సౌకర్యం,ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం లలోప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. మంగలవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా దివ్యంగులకు ఎన్నికల సంఘం కల్పిస్తున్న సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదివ్యాంగులు తమ ఓటు హక్కుని ఫామ్ 8 ఇవ్వడం ద్వారా వారు దివ్యాంగులు అని నమోదు చేసినట్లయితే ఎన్నికలలో వారికి ప్రత్యేక క్యూ లైన్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందని వారికి అవసరం అగు వీల్ చైర్, దివ్యాంగుల కోసం ప్రత్యేక రవాణా సదుపాయాన్ని కల్పించడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని వీటన్నిటినీ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 38572 మందికిపైగా దివ్యంగ ఓటర్లు ఉన్నారు. అందులో 36382 మందికి ఓటరు ఐడి లు ఉన్నవి. 1051 మంది నూతనంగా ఓటరు నమోదు కోసం ధరకాస్తు చేసుకున్నారు. పిడబ్ల్యుడి గా ఓటరు ఓటర్ కార్డ్ లో మార్పు కోసం 4001 మంది దివ్యంగులు ఫార్మ్ 8 లో ధరకాస్తు చేసినవారు ఉన్నారు. చివరిలో దివ్యాంగుల చేత ఈవీఎం మిషన్ పై ఓటింగ్ ఎలా వేయాలో దివ్యంగుల చేత ఓటు వేయించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ కృష్ణవేణి, డి ఆర్ డి ఓ కాలిందిని, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి

నవ తెలంగాణ- ఆలేరుటౌన్



అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు నమోదు చేసుకోవాలని, వివిధ పక్షాలు ఓటు హక్కు ప్రతి ఒక్కరు పొందేందుకు సహకరించాలని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.ఆలేరు తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆలేరు జపాలక సంఘం చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని, స్వీప్ కార్యక్రమాలను వివరించారు. వచ్చే అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా వివిధ రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి బుధవారం సమావేశం ఏర్పాటు చేసి వివరాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ వినయ్ కుమార్, ఆర్టిపి సభ్యులు పంతం కృష్ణ, జూకంటి ఫాల్ పాల్గొన్నారు.

ప్రజల సౌకర్యార్థం గ్రామ పంచాయతీల ఏర్పాటు



- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పడిన తర్వాత ప్రజల సౌకర్యం కోసం నూతన గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసి ఆయా గ్రామాలకు అనేక మౌలిక వసతులు కల్పించారని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం తిప్పర్తి మండలం గంగన్న పాలెం గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసిసి రోడ్లు, వైకుంఠధామాలు, మన ఊరి -మనబడి కింద పాఠశాల ల ఆధునికరణ, ప్రతి గ్రామానికి ట్రాక్టర్ ట్యాంకరు, పల్లె ప్రకృతి వనాలతో గ్రామాలను అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన వాగ్దాన మేరకు నల్గొండ నియోజకవర్గాన్ని 1300 కోట్ల రూపాయలు వెచ్చించి నల్లగొండ ను అభివృద్ధి పరుస్తున్నారని, ఈ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి కావాలంటే మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే రావాలని, నల్లగొండ లో ఆశించిన మార్పు జరుగుతున్నందున తనను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమం లో తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,గ్రామ సర్పంచ్ మర్రి యాదగిరి, మండలపార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి , రైతుబంధు అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్, వైస్ ఎం పి పి ఏనుగు వెంకట్ రెడ్డి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు , పి ఏ సి ఎస్ చైర్మన్ కందుల రేణుక లక్ష్మయ్య, మండల లక్ష్మయ్య , సర్పంచులు, రొట్టెల రమేష్ కోన జానయ్య, వెంకట్రాంరెడ్డి, బత్తిని పురుషోత్తం, ఒంటెపాక సుశీల పరశురాములు, మత్స్యశాఖ చైర్మన్ మర్రి శ్రీను, ఉప సర్పంచ్ మామిడి వెంకటేశ్వర్లు, మండల పార్టీ ఉపాధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్స్ సోహెల్, కొమ్ముగిరి బాబర్, గుర్రం వెంకటరెడ్డి వార్డు సభ్యులు గ్రామ ప్రజలు



కేసీఆర్ వల్లే కులవృత్తులకు పూర్వ వైభవం

- మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ - చండూర్

గత పాలకుల హయాంలో నిర్వీర్యమైన కుల వృత్తులకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్ దేనని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక బి ఆర్సి ఫంక్షన్ హాల్ లో బిసి రైతుబంధుకార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంగా 287 మంది చేతి వృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.2 కోట్ల 87 లక్ష విలువచేసే గ్రాంట్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.తన ప్రాణం ఉన్నంతవరకు మునుగోడు నియోజకవర్గ ప్రజల సంక్షేమ కోసం పని చేస్తానని అన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే అమలవుతున్నాయని పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మంత్రులు ఇచ్చిన సంక్షేమ అభివృద్ధికి 100 కోట్లు నిధులు మంజూరు చేసి నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు బి ఆర్ఎస్ పార్టీపై చేస్తున్న అర్ధరహిత ఆరోపణలు ప్రజలే తిప్పికొడతారన్నారు. రానున్న సాధారణ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రావడం కి అది కార్యకర్త సైనికుల పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి డెవలప్మెంట్ అధికారులు కృష్ణవేణి ఖాజా మొహిద్దిన్, ఎంపీపీలు జెడ్పీటీసీలు ఎంపీడీవోలు ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

కొత్త ఓటర్ నమోదుకు 19 వరకు గడువు



- యాదాద్రి భువనగిరి జిల్లా టి.వినయ్ కృష్ణారెడ్డి

నవ తెలంగాణ- భువనగిరి రూరల్ .

కొత్త ఓటరు నమోదుకు ఈనెల 19 వరకు గడువు ఉన్నందున 18 సంవత్సరములు నిండిన వారు, ఓటు హక్కు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టరు టి వినయ్ కృష్ణారెడ్డి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బుధవారం నాడు ఆయన కాన్ఫరెన్స్ హాలులో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశమై గత వారం నుండి ఇప్పటి వరకు జరిగిన ఓటరు జాబితా సవరణ వివరాలు, బూట్ లెవల్ ఏజెంట్ల నియామకం గురించి సమీక్షించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఆగష్టు 21 తేదీ వరకు 94- భువనగిరి, 97-అలేరు అసెంబ్లీ నియోజక వర్గాల ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరిగిందని, భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 2,06,883 ఓటర్లు, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 2,20,638 ఓటర్లుగా మొత్తం 4,27,471 ఓటర్లు ఉన్నారని తెలిపారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం ద్వారా ఈనెల 19 వరకు మార్పులు, చేర్పులు, తొలగింపులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బహుజన సమాజ్ పార్టీ నుండి బంటు రామచంద్రయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి కుర్రా వెంకటేశ్, సిపిఎం నుండి బట్టుపల్లి అనూరాధ, భారత రాష్ట్ర సమితి నుండి ఎవి కిరణ్ కుమార్. కలెక్టరేటు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిటి సురేష్ లు పాల్గొన్నారు.

8న మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నేరేడుచర్ల

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ లకుమల్ల జ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్టుఎంపీడీవో శంకరయ్య తెలిపారు.సమావేశానికి మండలంలోని జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సభ్యులు, సర్పంచులు, కోఆప్షన్ మెంబర్లు, మండలంలోని అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.సమావేశంలో మండలంలోని అన్ని సమస్యలను చర్చ ఉంటుందన్నారు.

సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తా

నవతెలంగాణ-సూర్యాపేట

త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో సూర్యాపేట బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉంటానని రాష్ట్ర నాయకులు, ఎంపీటీసీల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బోళ్ళ కరుణాకర్ తెలిపారు.బుధవారం స్థానిక ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ వర్గాలను చైతన్యం చేసేందుకు ప్రజా ఉద్యమాల్లో, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలకపాత్ర పోషించానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల రామ్మూర్తిగౌడ్, తుక్కాని మన్మథరెడ్డి, రాములు, మోదాల విజయ్, పున్న వెంకటేశం, బోళ్ళ శ్రీనివాస్ రెడ్డి, జి కోటయ్య, ప్రజా కవి రామలింగం, సైదా, కరుణాకర్ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలఅభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

సీఎం కేసీఆర్ సారథ్యంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెలుగుపల్లి సమీపంలో గల పలుకుబోడు తండా నుండి జాతీయ రహదారి వరకు 1.5కిలోమీటర్లకు ఒక కోటి 35 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు మంజూరు చేసిన సందర్భంగా సీఎం కేసీఆర్ డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వెలుగుపల్లి సర్పంచ్ మామిడి వెంకన్న, సింగారం తండా సర్పంచ్ పద్మ శంకర్ నాయక్, ఎంపీటీసీ కవిత కుమార్, ఉప సర్పంచ్ మోదాల పరమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, ఎస్ఎంసి చైర్మన్ వీరయ్య, జలంధర్ ,నాయకులు సోమయ్య ,యాకయ్య ,రమేష్ ,నాగయ్య ,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

సాహితీ పుస్తకాల పంపిణీ అభినందనీయం

నవతెలంగాణ-చివ్వెంల

అస్థిత్వం ఎన్ జీవో, అక్షర ఫౌండేషన్ సాహితీ పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని సూర్యాపేట జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ జనార్ధన్ అన్నారు .బుధవారం చదవండి-చదివించండి అనే నినాదంతో. చివ్వెంల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సూర్యాపేట జిల్లా ఉన్నతి అభ్యసన అభివృద్ధి తెలుగు శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు బోధనలో సృజనాత్మకంగా, ముఖాముఖిగా, సమీక్ష, ప్రాజెక్ట్ లో ఉపయోగపడే అక్షర ముద్రికలు సాహితి పుస్తకాలను తెలుగు ఉపాధ్యాయులందరికి అందజేశారు.విద్యార్థులలో పఠనాసక్తిని పెంపొందించేందుకు, తెలుగు భాషలో అనర్ఘలంగా మాట్లాడడానికి ఉపయోగపడేలా 34 ప్రాథమిక పాఠశాలల్లో గ్రంథాలయ తెలుగు భాషా పుస్తకాలను పంపిణీ చేశామని అక్షర ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు బత్తుల దామోదర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ చైర్మన్ యాస రాంకుమార్ రెడ్డి, దరావత్ లకుపతి, జిల్లా రిసోర్స్ పర్సన్స్ అద్దంకి రవికుమార్, కట్ట క్రిష్ణయ్య, రామ చంద్రయ్య, వెంకటేశ్వర్లు,గురుచరన్ ,రమణ, ఉప్పలమ్మ, ప్రశాంతి, పాల్గొన్నారు.

జయ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయ పాఠశాల చిన్నారులు కృష్ణుడు , గోపిక వేషధారణలతో వేడుకలకు వన్నె తెచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉట్టి కొట్టడం, కోలాటాలు, నృత్యాలు , వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను, తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి. కృష్ణుడు , గోపిక వేషధారణలతో వున్న చిన్నారులచే పాఠశాల ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు ఆటపాటలతో ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఈ వేడుకలలో పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ , డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ప్రదానోపాధ్యాయులు చిలువేరు వేణు, విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతనకల్:మండలకేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు గోపికలు,శ్రీకృష్ణుని వేషధారణలు ధరించి నృత్యాలు,కోలాటాలు,విచిత్ర వేషధారణలు వేసి చూపరులను అలరించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారగోని వెంకట్‌గౌడ్,ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,రాజేశ్వరి, రామన్న,రమేష్,సాయిరాం, యశ్వంత్,వీరన్న, రాము,శ్రీలత, మౌనిక,రాజేశ్వరి,అనూష,శృతి, సునీత,శ్రేయ,జ్యోత్స్న విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సింహగర్జనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నాంపల్లి

ఈనెల 10న హైదరాబాదులోని సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే బీసీల సింహగర్జన సభను విజయవంతం చేయాలని బీసీ మహిళ మండలఅధ్యక్షురాలు బిరుదోజు యాదమ్మ కోరారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు.జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు చట్టసభలలో 20 శాతం కూడా ప్రాతినిధ్యం లేకపోవడం చాలా బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో మారమ్మ, లక్ష్మి, పరమేశ్వరి, కలమ్మ, అనురాధ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

భక్తుల ఆదరణ పొందుతున్న దండుమైసమ్మ తల్లి ఆలయం

- **విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

జిల్లాలో అత్యధిక భక్తుల ఆదరణ పొందుతున్న దండు మైసమ్మ తల్లి ఆలయ విస్తరణ అభివృద్ధి చేసేందుకు భక్తుల సహాయార్థం నూతన ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆలయ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆలయంలో నిర్వహించిన గణపతి పూజహోమం పాల్గొన్నారు.అనంతరం మాట్లాడారు.జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న ఈ ఆలయాన్ని జిల్లాలో అత్యంత ప్రాచుర్యం పొందేలా భక్తులకు అన్ని సౌర్యాలు కల్పిస్తామన్నారు.తెలిపారు.3 రోజులు జరిగే ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు గ్రామస్తులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.ఆది దేవాలయంలో పూజలు నిర్వహించి ఆలయ సమీంలోని రేకుల షెడ్లు, నీటి వసతులను పరిశీలించారు. ఆలయం నుండి గ్రామం వరకు విద్యుత్ ఏర్పాట్లు చేసేందుకు విద్యుత్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పోతరాజు ఆలయం లో తగిన ఏర్పాట్లు కోసం అధికారుల కు ఆదేశాలు చేశారు. ఆలయ సమీపంలో వృధాగా పోతున్న ఎస్సార్ఎస్పీ నీటిని అరికట్టేందకు వర్షం ను లెక్కచేయకుండా సుమారు రెండు గంటలు పరిశీలించి అధికారుల తో చర్చించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దేవాదాయ,ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహహించే ఈ ఉత్సవాల్లో మొదటి రోజు జరిగిన కార్యక్రమంలో రాజ్యసభ



సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్,జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మర్ల చంద్రారెడ్డి,ఎంపీటీసీ యడవెళ్లి ముత్తయ్య,గ్రామ సర్పంచ్ గంపల సతీష్,దేవాదాయ శాఖ సహాయ.కమిషనర్ మహేందర్‌కుమార్,ఆలయ కార్యనిర్వహణఅధికారి కుశలయ్య, పీఏసీఎస్ చైర్మెన్ కొణతం సత్యనారాయణరెడ్డి, తూడి నర్సింహారావు, బత్తుల ప్రసాద్,ముద్దం కృష్ణారెడ్డి, కోతి ప్రతీప్‌రెడ్డి, బెల్లంకొండ యాదగిరి, సైదులు, ముత్తయ్య, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'కబ్జా కోరులకు మద్దతిస్తే సహించం'

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

బహుజనులకు మద్దతుగా నిలబడి వారికి రక్షణగా ఉండాల్సిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, బహుజన సిద్ధాంతానికి వ్యతిరేకంగా భూఆక్రమణదారులు, కబ్జా కోరులకు మద్దతు ఇవ్వడం దురదృష్టకరమని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు కడియం పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హస్సేన్ అన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడారు.భూ ఆక్రమాదారులు, కబ్జాకోరులకు మద్దతు ఇస్తే దళిత సంఘాలు చూస్తూ ఊరుకోవని, తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు..సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ నిర్వహించిన.డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కాన్షీరాం సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయాల్సిన ప్రవీణ్‌కుమార్ గాంధీనగర్‌కు వచ్చి వట్టె జానయ్యయాదవ్ చేస్తున్న అక్రమాలు, భూకబ్జాలకు మద్దతు ఇవ్వడం పట్ల దళితులు ఆగ్రహంతో ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పలపల్లి చిరంజీవి, ఉపాధ్యక్షులు జయశంకర్, చెరుకుపల్లి శ్రీనివాస్, నర్సయ్య, సందీప్, పూర్తయ్య, క్రిష్ణ, మంగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్‌కు స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించడం హర్షనీయం

నవతెలంగాణ-పాలకవీడు

టీపీసీసీ మాజీ అధ్యక్షులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఆలిండియా కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించడం పట్ల, ఆ పార్టీ పాలకీడు మండల నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది.బుధవారం ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్ అధ్యక్షతన బెట్టితండా సర్పంచ్ మోతిలాల్ నాయక్, వైస్ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బైరెడ్డి జితేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సభ్యుడి నాగిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మీసాల ఉపేందర్, బొత్తలపాలెం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అత్తి రాంబాబు, రైతు సంఘం నాయకుడు బట్టు కమలాకర్‌రెడ్డి తదితరులు సమావేశమయ్యారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు కృతజ్ఞతలు తెలిపారు.

రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రిజర్వేషన్లపై 50శాతం పరిమితిని తొలగించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సాగర్‌రోడ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ ఈనెల సెప్టెంబర్ 18-22 మధ్య ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న తరుణంలో రిజర్వేషన్ కోటాను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అన్నారు. దేశంలో మరిన్ని ఇతర వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కల్పించడానికి వీలుగా కోటాను పెంచాల్సిందేనన్నారు. ఓబీసీ కోటాలో మరిన్ని కులాలకు రిజర్వేషన్లు ఇస్తే ఓబీసీలోని పేదలకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు.వినతిపత్రం అందజేసిన వారిలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, జానపాటి రవి, గూడపూరి సత్యనారాయణ, నాగేశ్వరరావు, సంజీవ్, సతీష్ తదితరులు ఉన్నారు.

బైరు మల్లయ్య స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి

- **కల్లుగీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు**

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



స్వాతంత్ర సమరయోధులు బైరు మల్లయ్య స్ఫూర్తితో గీత కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిచౌగోని సీతారాములు అన్నారు.బుధవారం నార్కట్ పల్లి మండల పరిధిలోని ఔర వాణి గ్రామంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు బైరు మల్లయ్య మూడవ వర్ధంతి సభ తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అధ్యక్షతన జరిగింది. బైరు మల్లయ్య విగ్రహానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బైరు మల్లయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలోబైరు మల్లయ్య కుమారులు బైరు నరేందర్, అశోక్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పామన గుండ్ల అచ్చాలు, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, ఉపాధ్యక్షులు ఉప్పల గోపాలు, జిల్లా సహాయ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, జెర్రిపోతుల ధనంజయ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులుమామిడి హనుమంతు, తండు నరసింహ,కెవిపిఎస్ జిల్లా నాయకులు దండు రవి బొల్లు రవీందర్,నార్కట్ పల్లి వైస్ ఎంపీపీకల్లూరి యాదగిరి,స్థానిక ఎంపిటిసి ఎస్ ఆర్ జయలక్ష్మివెంకటేశ్వర్లు స్థానిక గ్రామ శాఖ కార్యదర్శి కల్లూరి కంట మహేశ్వర్, స్థానిక , కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు.

కేసీఆర్ మునుగోడు నుండి పోటీ చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ నుండి పోటీ చేయాలని రాష్ట్ర ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి కన్వీనర్ కంచుకట్ల సుభాష్ కోరారు. బుధవారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మునుగోడు నియోజకవర్గ ప్రాంతం అభివృద్ధిలో ఎంతో వెనుకబడిన ప్రాంతమని, విద్యావైద్యం,ఉపాధితో పాటు ఇతర రంగాలలో అభివృద్ధి శూన్యం అన్నారు.కొన్ని దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఫ్లోరోసిస్ రక్కసితో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసిఆర్ యుద్ధ ప్రాతిపదిక మిషన్ భగీరథ కార్యక్రమాన్ని చేపట్టి కృష్ణ నీటితో త్రాగునీరు అందించి ఈ ప్రాంత ప్రజలకు ఫ్లోరోసిస్ వ్యాధి నుండి విముక్తి కల్పించారన్నారు.ఫ్లోరోసిస్ శాశ్వత నిర్మూలన ప్రదాతగా కేసీఆర్ ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు.అదేవిధంగా మునుముందు కూడా మునుగోడు నియోజకవర్గ ప్రాంతం త్వరితగా అభివృద్ధి సాధించాలన్న,లక్ష్మణాపురం, చర్లగూడెం రిజర్వాయర్ పనుల పూర్తయి సాగునీరు అంది ప్రాంతం సస్యశ్యామలం కావాలన్నా, అన్ని రంగాలలో అభ్యున్నతిని సాధించి మునుగోడు నియోజకవర్గ ప్రాంతం అభివృద్ధిలో మరో సిద్దిపేట, సిరిసిల్ల గా రూపాంతరం చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ మునుగోడు ప్రాంతం నుండి పోటీ చేయాలని అలాగైతేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందు తుందన్నారు.దేశంలోనే తెలంగాణాని అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మునుగోడు ప్రాంతం నుంచి పోటీ చేస్తే తనను పువ్వుల్లో పెట్టి గెలిపించుకుంటామని,ఈ ప్రాంత ప్రజలు వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారని తెలిపారు.మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చండూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

సంక్షేమపథకాలు అందించాలన్నదే లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని కొరటికల్ ఉపసర్పంచ్ ఎల్లంకి యాదగిరి , బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అయితగోని శేఖర్ అన్నారు . బుధవారం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన రామాచారికి బీసీ బంద్ నుండి మంజూరైన లక్ష రూపాయల చెక్కును బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు అండగా ఉండేందుకు బీసీ బంద్ పథకం ప్రవేశపెట్టి ఎంతోమంది కులవృత్తుల కళ్ళల్లో ఆనందం నింపారన్నారు . ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అయితగోని శంకర్ , బొడ్డుపల్లి పార్వతమ్మ వెంకన్న , గోపి తదితరులు ఉన్నారు.

లోయోలాటెక్నో స్కూల్‌లో బోనాల పండుగ

నవతెలంగాణ- చిట్యాల టౌన్

చిట్యాల పట్టణంలోని లోయోలా టెక్నో స్కూల్లో బుధవారం కృష్ణాష్టమి బోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఉదయం ప్రైమరీ విద్యార్థులు గోపిక, కృష్ణుని వేషధారణలో అలరించారు. మధ్యాహ్న సమయంలో విద్యార్థినులు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులు పోతురాజు వేషాలు ధరించి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎన్ ఎఫ్ సుందర్ రాజు, ప్రిన్సిపాల్ ఎండి జమీరుద్దీన్ డైరెక్టర్లు కిరణ్, వెంకన్న ,శ్రవణ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణం కోసం వినతిపత్రం అందజేత

నవతెలంగాణ- చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన కనకదుర్గ ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగాకలిశారు. సంఘానికి 10 గుంటల భూమిని , భవన నిర్మాణానికి కావలసిన నిధుల కోసం వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టాక్టర్ సంఘానికి కావలసిన భూమిని కలెక్టర్ తో మాట్లాడి తొందర్లో ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్యా, మున్సిపల్ వైస్ చైర్మెన్కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు జిట్టా బందయ్యా, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య మాజీ ఎంపీటీసీ గుండె బోయిన సైదులు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, ట్రాక్టర్ సంఘం అధ్యక్షులు ఇరగ దిండ్ల గణేష్, కార్యదర్శి సాగర్ల పవన్, కోశాధికారి కూరెల్ల రవి, గౌరవ సలహాదారుడు చిర్రబోయిన యాదయ్య, పాల్గొన్నారు .

శివానికి జెడ్పీచైర్మెన్ నివాళులు

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

మండల పరిధిలోని నక్కపల్లి గ్రామానికి చెందిన దొంతరబోయిన సైదులు కూతురు దొంతరబోయిన శివాని క్రిమిసంహారక మందు తాగి నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. బుధవారం శివాని మృతదేహానికి, జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి ,స్థానిక శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పూలమాల వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి , ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ,నార్కట్ పల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి , స్థానిక ఎంపీటీ కనుకు అంజయ్య , సర్పంచ్ ఈద మాదవి నర్సింహ ,చెరువుగట్టు సర్పంచ్ మాల్గ బాలకృష్ణ , వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చండూరు

ఈనెల 9 న నల్గొండ కోర్టులో నిర్వహిస్తున్న నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని చండూరు ఎస్సై సురేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్) రాజీ చేసుకునేందుకు అవకాశం ఉందనే సమాచారాన్ని తెలియజేయాలని తెలిపారు.రాజీ చేసుకునే ఇరు వర్గాలు సెప్టెంబర్ 6 నుండి సెప్టెంబర్ 9 వరకు పోలీసు స్టేషన్‌కి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడుతుందని తెలిపారు. ఏదైనా సమాచారం కోసం కోర్ట్ కానిస్టేబుల్ రాజు 8712531294 లేదా కానిస్టేబుల్ సురేష్ 8712530951 సంప్రదించాలని తెలిపారు.

కొనసాగిన కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రెగ్యులరైజేషన్ కొరకు సాగుతున్న నిరసన బుధవారం మూడో రోజు కాంట్రాక్ట్ అధ్యాపకులు విశ్వవిద్యాలయంలో ర్యాలీగా వెళ్లి మహాత్మునికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు రవీందర్ రెడ్డి డా రమేష్, డా జ్యోతి మాట్లాడుతూ న్యాయమైన తమ డిమాండ్ ను ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా పండరయ్య, రామచంద్రుడు, అశ్విని రాజేశ్వరి తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

సాగర్ - మిర్యాలగూడ పేరుతో జిల్లాను ప్రకటించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జున సాగర్- మిర్యాలగూడ పేరుతో జిల్లాను ప్రభుత్వం ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ అన్నారు.బుధవారం స్థానిక ఎన్ఎస్పీ వసతిగృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని వసతులు వున్న మిర్యాలగూడను జిల్లా చేయడంలో నిర్లక్ష్యం చేశారన్నారు.రెండు నియోజకవర్గాల ప్రజల అభిమాతాన్ని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు.కొత్త జిల్లా ఏర్పాటులో మిర్యాలగూడను ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమం ప్రారంభం చేసి 400 రోజులు ఐన పట్టించుకోవడం లేదని వాపోయారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లా ఏర్పాటు ఉద్యమం మరింత ఉధృతంగా చేస్తామని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా సాధన సమితి సభ్యులు డాక్టర్ రాజు, వస్కుల మట్టయ్య,కుతుబుద్దిన్, పరంగిరాము,సైదులు,మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్‌నాయక్,నాగరాజు,వెంకన్న పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకునేందుకు సహకరించండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల చివరి వరకు యువకులు ఓటు నమోదు చేసుకున్నందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఆర్డీవో చెన్నయ్య కోరారు. బుధవారం తన కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవర్గ వ్యాప్తంగా జూలై నుండి ఇప్పటివరకు 11496 దరఖాస్తులు, 4758 దరఖాస్తులు బిఎల్ఓ దగ్గర ఉన్నాయని, 67 దరఖాస్తులు ఎమ్మార్వో 116 దరఖాస్తులు ఆర్డీవో కార్యాలయం వద్ద పెండింగ్లో ఉన్నట్టు తెలిపారు. 69 ఓట్లు డబల్ ఓట్లుగా గుర్తించామని వాటిని తొలగించినట్లు తెలిపారు. 1211 ఓట్లు చనిపోయిన ఓట్లుగా గుర్తించామని తెలిపారు. 385 దరఖాస్తులు సవరణ కోసం వచ్చాయన్నారు. నూతన ఓట్ల నమోదుకు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని నిరసన

నవతెలంగాణ-నాంపల్లి

పాత తాలూకా కేంద్రమైన నాంపల్లి మండలాన్ని మర్రిగూడ, చింతపల్లి, గుర్రంపోడు మండలాలతో కలిపి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని నాంపల్లి మండల కేంద్రంలో బుధవారం అఖిల పక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అఖిల పక్షాల నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, నాంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాలేంక గురుపాదం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వాశిపాక ముత్తిలింగం, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదేపాక వేలాద్రి, అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరే సాయిరాం, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, బీసీ సంఘం నాయకుడు అబ్బనబోయిన వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుష్పాక నరసింహ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బుషిపాక శాంతి కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుషిపాక జగన్, గుమ్మడి నరసింహారెడ్డి, వీరమల్ల లవయ్య, బిరుదోజు యాదమ్మ, పూదరి సైదులు, దీవన ఫౌండేషన్ చైర్మన్ బి వెంకటయ్య, ఇరిగి వెంకటయ్య, అన్ని గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పార్కులను, ఓపెన్‌జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దేవరకొండ

పార్కులను,ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని 15వార్డులో రూ.10లక్షలతో ఏర్పాటు చేస్తున్న పార్కు పనులకు,రూ.8లక్షలతో చేపడుతున్న ఓపెన్ జిమ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూజిమ్స్ తో దేహదారుఢ్యాని పెంపొందిస్తాయన్నారు.ఖిలాలో రూ.5కోట్లతో పార్కు త్వరలో పూర్తి కానునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,వైస్‌చైర్మన్ రహత్ అలీ, కౌన్సిలర్లు పొన్నబోయిన సైదులు,మహమ్మద్ రైస్, కమిషనర్ వెంకటయ్య, ఏ ఈ రాజు ,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ, ,తౌఫిక్ ఖాద్రీ,ఇలియస్,జావిద్ ముక్తి,జనీబాబా,బురన్,పొట్ట మధు,జావిద్, ఫ్రోజ్,అజిమ్,జమిర్,జకీర్,వేముల కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలు అందరికి అందేలా చర్యలు

నవతెలంగాణ-దామరచర్ల

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చర్యలుతీసుకోవాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వినోద్‌నాయక్ డిమాండ్ చేశారు.దామరచర్లలో బుధవారం జరిగిన పార్టీ కార్యవర్గ సభ్యులు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆశించిన మేరకు పేద ప్రజలకు అందలేదని చెప్పారు. బి. ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు మాత్రమే ఆయా పథకాలను పంచుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్,ఎర్రనాయక్, దయానంద్, బాలసైదులు, కోటిరెడ్డి, ఖాజామోయినుద్దీన్, శ్రీను, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని పెద్దాపురం గ్రామ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ ఇందిరా ఆధ్వర్యంలో బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు సూచించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించి ఆయుష్ ఆరోగ్యకరదీపికలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాంపల్లి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలలో పేరెంట్స్ మీటింగ్

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

పోషణ మాసం సందర్భంగా బుధవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలో గల అంగన్వాడి కేంద్రాలలో 3. సంత్సరాల నుండి 5సంత్సరాల పిల్లలకు మానసిక శారీరక సాంఘిక అభివృద్ధిల తోడ్పాటు కొరకు అంగన్వాడీ కేంద్రాలలో ఎర్లీ చైల్డ్ వుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే ను నిర్యహించితల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రంలో ఐసిడిఎస్ సూపర్వైజార్ నాగమణి, ప్రీస్కూల్ పిల్లల తల్లులు, అంగన్వాడీ టీచర్ రమాదేవి, హెల్పర్ మట్టమ్మ పిల్లలు పాల్గొన్నారు.

పెరిగిన ఫర్టిలైజర్,హమాలీ దిగుమతి రేట్లు

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ బజారు హమాలీ ఫర్టిలైజర్ దిగుమతి, ఎగుమతి రేట్లు రెండు సంవత్సరాలకు ఒకసారి ఒప్పందం ప్రకారం బుధవారం పెరిగినట్లు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, అధ్యక్షులు రామస్వామి అన్నారు ఈ ఒప్పందాల్లో ఉన్న రేట్లపైన 19 శాతం పెరిగాయని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ,ప్రతి కార్మికులకు ఇన్సూరెన్స్, పండుగ సెలవు లాంటివి ఈ ఒప్పందంలో చేసుకోవడం జరిగిందన్నారు .ఈ రేట్లు రెండు సంవత్సరాలు ఉంటాయని, ఫర్టిలైజర్ యజమాన్యం అధ్యక్షుడు రామాచారి ,కోశాధికారి దాచేపల్లి రమేష్ ,కార్యదర్శి నీలా రవి, ఆధ్వర్యంలో రేట్లు ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జూలూరి వెంకట రాములు , అలమూరు మల్లయ్య, నీల వెంకటయ్య ,పంగా కృష్ణయ్య, దోమల వెంకటయ్య ,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సాయి సిద్ధార్థ హై స్కూల్ ,రెయిన్బో స్కూల్ పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలో అలంకరించుకొని పాఠశాలల్లో ఉట్లు కొట్టి ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల నిర్వాకులు ప్రధానోపాధ్యాయులు కట్ట వెంకటరెడ్డి, దామోదర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్లను పర్మినెంట్ చేయాలి

- 8న చలో కమిషనరేట్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్, మండల పరిషత్ స్కూల్ లలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తున్న స్కూల్ స్వీపర్ల ను పర్మినెంట్ చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని వెంటనే పర్మినెంట్ చేయాలని కోరుతూ సెప్టెంబర్ 8 చలో హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనరేట్ ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండ జిల్లా పరిషత్ ముందు జరుగుతున్న రాష్ట్ర జిల్లా మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల నిరవధిక సమ్మె 73వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీపర్లకు కనీస వేతనమివ్వాలని, మరణించిన స్వీపర్ల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నేడు శుక్రవారం హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు స్వీపర్ల అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్కూల్ స్లిప్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పనస నరసింహ, జిల్లా కార్యదర్శి ఎండి. అనిల్, కామన్ల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు ఈ. పూలమ్మ, సైదమ్మ, మేడిగినాగయ్య, ఇస్మాయిల్, తాజుద్దీన్, పాల్గొన్నారు.

సమాజమార్గదర్శకుడు ఉపాధ్యాయుడు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయుడు జాతి నిర్మాతగా సమాజ మార్గదర్శకుడు అని డాక్టర్ మునీర్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పోగుల సందీప్, తాజ్ బాబా, యాదగిరి శ్రీనివాస్ రెడ్డి హుస్సేన్ సాయి, అరవింద్, షాహీర్, సహిం అరవింద్, ప్రవీణ్, మదిహా ఫాతిమా, జరీనా, కావ్య, నందిని, ఫారోజా, ఉమ, అంజుం, రుహీన, కరిష్మా సానియా శ్వేత తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీలో పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోపికల వేషధారణలో ఉన్న విద్యార్థులు ఉట్టికి ఉన్న తాడును లాగుతుండగా కృష్ణుడి వేషధారణలో ఉన్న విద్యార్థులు ఉట్లు కొట్టారు. పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ కోసం గీతోపదేశంతో మానవాళికి దిశా నిర్దేశం చేసి, మహాభారత యుద్ధాన్ని ముందుండి నడిపించిన మార్గదర్శి శ్రీకృష్ణుడు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కర్నాటి నాగరాజు ,ప్రిన్సిపాల్ బంధనాదం సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నిరుపేదల భూములపై సర్పంచ్ ప్రతాపం తగదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని జంకుతండా గ్రామ పంచాయతీలో సర్వే నెంబర్ 45 లో 20 మంది నిరుపేదలు వుంటే అట్టి భూములపై అధికార పార్టీ సర్పంచ్ రవీందర్ ప్రతాపం తగదన ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్దునాయక్ అన్నారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 40 సంవత్సరాల నుండి పేదలు భూమిలో వుంటే బలవంతంగా జేసీబీతో భూమిపై వచ్చి పేదలను భయబ్రంతులను చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.కొంత మంది సర్పంచులు భూములు కొంటున్నామని దొంగ ఎంబీ రికార్డులు చేసి బిల్లులు ప్రభుత్వ ఖజానా కొలగొట్టారన్నారు.ధరణి దొంగ పట్టా చేయించి అందులో గ్రామ పంచాయతీ భవనం నిర్మించాలనుకోవడం మూర్ఖత్వ మన్నారు.రిజన బిడ్డ మాలోతు సరోజ పాయిజన్ తీసుకుందన్నారు. ప్రస్తుతం హాస్పిటల్‌లో చికిత్సలో వున్నదని, ఆమెకు ఏమైనా జరగరానిది జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి.చందునాయక్, త్రిపురారం మండల అధ్యక్షులు డీ.చంటినాయక్, రవినాయక్,రమేష్‌నాయక్, గుండునాయక్, సంతోష్‌నాయక్, బాలాజీనాయక్, కోటేష్‌నాయక్, గణేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

నేషనల్ హెల్త్ మిషన్ స్కీం లో పనిచేస్తున్న అల్ క్యాడర్స్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా 7వ రోజు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు బతుకమ్మ ఆడి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 16,000 మంది ఉద్యోగులు ఎన్ హెచ్ ఎం స్కీం లో పనిచేస్తున్నరని, ఎలాంటి షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కామ్రాన్, వినోద్, దుర్గ, సౌజన్య, మధు, శ్రీదేవి, రమేష్, సరిత, భార్గవి, శిరీష, ఉదయశ్రీ పాల్గొన్నారు.



కేసీఆర్, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిల ఫ్లెక్సీకి పాలాభిషేకం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండలంలోని గ్రామాలకు హెచ్ఎండీఏ నిధుల ద్వారా 25 కోట్ల రూపాయల నిధులు మంజూరైన సందర్భంగా బుధవారం పట్టణకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మునగాల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, రాష్ట్ర ఐటీ, మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్, రాష్ట్ర విద్యుత్తుశాఖ గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిల ఫ్లెక్సీకి సర్పంచ్‌లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్‌లు రిక్కల ఇందిరసత్తిరెడ్డి, వెల్వర్తి యాదగిరి, బచ్చు రామకృష్ణ, చక్రం జంగయ్య, కొర్పూరి సైదులు, చౌట వేణుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కొండయ్య పాల్గొన్నారు.

దళిత బంధు లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి

నవతెలంగాణ -రామన్నపేట

దళిత బంధు లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని, ఎమ్మెల్యేల జోక్యం ఉండకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గాదే శోభారాణి కృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఊరికి ఒక కోడి ఇంటికో ఈకలాగా కాకుండా మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న దళిత కుటుంబాలన్నింటికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ బంధు ద్వారా మంజూరైన లక్ష రూపాయలను ఒకరికి మంజూరైతే ఇద్దరికీ పంచినట్టు తెలిపారు.

టీయూడబ్ల్యూజే(హెచ్ 143) భువనగిరి నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కె.రాజు, బి.మల్లేశం

నవతెలంగాణ- భువనగిరిరూరల్

టీయూడబ్ల్యూజే(హెచ్143) జర్నలిస్టులకు అండగా నిలిచి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని జిల్లా అధ్యక్షుడు జూకంటి అనిల్, ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ అన్నారు. బుధవారం టీయూడబ్ల్యూజే(హెచ్ 143) జిల్లా అధ్యక్షుడు జూకంటి అనీల్ ప్రధాన కార్యదర్శి దుడుక రామకృష్ణ, యూనియన్ సీనియర్ నాయకుల సమక్షంలో భువనగిరి నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భువనగిరి కమిటీ అధ్యక్షులుగా కురిమిండ్ల రాజు,ప్రధానకార్యదర్శి బోయిని మల్లేశం లు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా బండారు స్వామి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు ఉపాధ్యక్షులుగా భానోతు చక్ర, పి బలరాం రెడ్డి, పి బాలరాజు, ఎం డి ఇస్తియక్, సహాయ కార్యదర్శి సురుపంగ కుమార్, బి సిరిల్ బాబు, ప్రచార కార్యదర్శి సిద్దుల శివ, మండల కార్యవర్గ సభ్యులు అర్ నవిన్, పి రమేష్ , నరసింహ, యన్ శ్రీశైలం, మహేష్,గడ్డం సత్యానారయణ, రేపాక సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎండి ఇంతీయజ్, బొడిగే దిలీప్ గౌడ్ లను జిల్లా కమిటీలోకి తీసుకుంటున్నట్టు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జూకంటి అనీల్, దుడక రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఎం.డి ఖాజా, గోవర్ధన్ చారీ, కేతావత్ తిరుపతి నాయక్, ఎండి హమీద్ పాషా, శ్రీహరిలు పాల్గొన్నారు.

10న హైదరాబాదులో బీసీల సింహ గర్జనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - భువనగిరి

ఈ నెల 10న హైదరాబాదులోని సరూర్‌నగర్ స్టేడియం మైదానంలో జరిగే బీసీల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీల సింహగర్జన వాల్ పోస్టరును ఆయన ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలను ఓట్లు వేసే యంత్రాలు గానే వాడుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యేల జాబితాలో జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో..బీసీ సంఘం భువనగిరి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సాబన్కార్ వెంకటేష్, వంగరి లక్ష్మీనారాయణ, చల్లగురుగుల రఘుబాబు, శ్యాము గౌడ్, గాజుల క్రాంతి కుమార్, యాదగిరిగుట్ట మండలం అధ్యక్షులు అశోక చారి, కీర్తి సత్యనారాయణ, కూర శివకుమార్, రాములు, సతీష్, తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



సాధారణ ఎన్నికల ప్రక్రియ సమీపిస్తున్నందున ఎన్నికల బాధ్యతలు నిర్వహిస్తున్న నోడల్ అధికారులు ఎన్నికల కు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ అన్నారు.మంగళ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమర్ధ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులలో ఎటువంటి తప్పిదాలకు తావివ్వకుండా సమర్థంగా పని చేయూలన్నారు. రాబోయే ఎన్నికలలో వివిధ పనులకు విధులు నిర్వహించే అధికారుల డేటా సిద్ధం చేయాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికలకు జిల్లాలో 1766 పోలింగ్ కేంద్రాలు ఉండగా, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 520 ఉన్నాయని, జిల్లాలో మొత్తం 314 లొకేషన్స్ ఉండగా, 179 రూట్లను గుర్తించినట్లు తెలిపారు. వీటిపై ఆర్వో లు, సేక్టోరల్ అధికారుల కోసం ఇంజనీర్లను, సెక్టోరల్, పోలీస్ అధికారుల కోసం ఏఎస్ఐ , హెడ్ కానిస్టేబుల్ స్థాయి పోలీస్ సిబ్బంది నీ కేటాయించాలని ఆయన కోరారు. వారికి రూట్ మ్యాప్‌లు, పోలింగ్ కేంద్రాలు వంటి పూర్తి సమాచారాన్ని అందజేయాలన్నారు. గతంలో రీ పోలింగ్ జరిగిన ప్రాంతాలలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈవీఎం లను నియోజకవర్గ కేంద్రాలలో ఎక్కడ భద్రపరచాలి, డిస్ట్రిబ్యూషన్, పార్కింగ్, ట్రాఫిక్ వంటి విషయాలపై ఆర్వో లు సంభందిత అధికారులు, పోలీస్ సిబ్బంది చేత సమావేశాలు నిర్వహించి సమగ్ర వివరాలు అందజేయాలని ఆయన తెలిపారు. అంతే గాక ఎన్నికల విధులకు స్టాటిస్టిక్స్, ఆడిట్, రూట్ ఆఫీసర్స్, రిజర్వు స్టాఫ్ వంటి అంశాలపై చర్చించారు. ఎన్నికల విధులకు సంబంధించి వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫీని పోలింగ్‌కు వినియోగిచడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచడానికి చర్యలు తీసుకోవాలని ఆర్టీవో ను ఆదేశించారు.జిల్లా ఎస్పీ అపూర్వ రావు మాట్లాడుతూ, ఇప్పటికే అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. సరిహద్దులలో చెక్ పాయింట్ లను ఏర్పాటు చేయడానికి తగు ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్, జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ హరి సింగ్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడీ ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట



అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11 నుండి నిర్వహించే సిఐటియు ఆధ్వర్యంలోని అంగన్వాడీల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, హేల్పర్స్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 70 వేల మంది ఉన్నారన్నారు. ఇప్పటికీ కనీసం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడంతో సంవత్సరాల తరబడి వెట్టి చాకిరి చేస్తున్నారన్నారు. ఇతర రాష్ట్రాలలో అంగన్ వాడీ ఉద్యోగులకు ఆరోగ్యభద్రత, పి.ఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు రిటైర్ మేంట్ బేనిఫిట్స్ కల్పిస్తున్నారు. తెలంగాణలో మాత్రం అమలు కావడంలేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అంగన్ వాడీ వర్కర్స్ పేరును మార్చి టీచర్స్ గా మారుస్తామని మర్చిపోయారన్నారు. అంగన్వాడీల జీవితాలు మారడం లేదన్నారు. పనికి తగిన కనీస వేతనం లేక కుటుంబ భారం మోయలేక సతమతమవుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 నుండి ప్రారంభమయ్యే సమ్మేను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యం.డి పాష, సీనియర్ నాయకులు మామిడి వెంకట్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, జిల్లా కమిటి సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతన చట్టం అమలు చేయాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



వ్యవసాయ కూలీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరుతూ, ఆలేరు పట్టణంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగాఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల కోసం 1948లో తీసుకువ చ్చిన కనీస వేతనం చట్టాన్ని ప్రకారం ,ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి ప్రస్తుతం ధరలు కనుగుణంగా చట్టాన్ని సవరించాలన్నారు. అనంతరం కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్ఐ, సత్యనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మకంటి.లక్ష్మీనారాయణ ,గార. అశోక్, మాలోతు. శ్రీను, భానోత్వ ,చించు, మిట్ట. శంకరయ్య , నీరటి.వెంకటేష్, మీరట. అయోధ్య, మీరే.మార్క్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల పనితీరుపై ఆగ్రహం

- అధికారులు సమయపాలన పాటించాలి
- ఎంపీపీ గందమల్ల అశోక్

నవతెలంగాణ- ఆలేరు రూరల్



ప్రతి శాఖలకు సంబంధించిన అధికారుల పనితనంలో చిన్న చూపు జరుగుతుందని మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు .బుధవారం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వ్యవసాయ అధికారులు రైతులకు శిక్షణ ఇవ్వడం లేదన్నారు ప్రతి ఆఫీసులో ప్రతి అధికారి రిజిస్టర్లు సంతకం చేసి సమయానికి రావాలని కోరారు గ్రామాలలో బెల్ట్ షాపులు విచ్చావిడిగా అమ్ముతున్నందున ఆప్కార్ శాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు .గ్రామాలలో విద్యుత్ సమస్య అధికంగా ఉండడంతో అధికారులు రైతుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం సంబంధించి గ్రామాలలో పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో పల్లె దావకానాలు ఏర్పాటు చేయడం వాటి మీద ప్రజలకు అవగాహన కల్పించకపోవడం సరైంది కాదన్నారు గ్రామాలలో ప్రజలు రోగాల బారిన పడకుండా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు .ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీరు వచ్చే విధంగా చూడాలన్నారు వర్షాకాలం సందర్భంగా అక్కడక్కడ పైపులు పగిలి మురుగునీరు వచ్చి ప్రజలకు దురద రాకుండా చూడాలన్నారు అధికారులు గ్రామాలలో సమయానికి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు ..ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సలీం, వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, సూపర్డెంట్ వెంకటరమణ ,సర్పంచులు శ్రీశైలం, బండ పద్మ పర్వతాలు ,మహేందర్ రెడ్డి ,ఎంపీటీసీ లు బత్తుల నరేందర్ రెడ్డి ,బాకీ లక్ష్మి పలు శాఖల అధికారులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మునుగోడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నెరవేరుస్తున్నాడని బీఆర్ఎస్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ తెలిపారు.బుధవారం దేవలమ్మ నాగారం గ్రామంలో ముదిరాజుల పెద్దమ్మ గుడి నిర్మాణం ,కుల సంఘాల భవన నిర్మాణం కొరకు ప్రొసీడింగ్ ఇచ్చారు. .ఇండస్ట్రియల్ పార్క్ లో మరణించిన కార్మికులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి చనిపోయిన కార్యకర్తలకు రెండు లక్షల చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులు అందజేశారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తీర్మానం చేశారు. మునుగోడు అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ పార్టీ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తోనే సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దేవలమ్మ నాగారం సర్పంచ్ కళ్లెం శ్రీనివాసరెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్,తూప్రాన్ పేట మాజీ సర్పంచ్ ఆల్మాసిపేట కిష్టయ్య పాల్గొన్నారు

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి

నవ తెలంగాణ-మోత్కూరు

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని సర్పంచ్ పేలపూడి మధు అన్నారు. మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో లబ్ధిదారు గందె రజినికి ఏర్పాటు చేసిన రూ.3.06 లక్షల విలువైన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాసంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగాఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు, వీవోఏలు బండ రామనర్సమ్మ, జిట్ట మంజుల, బోయపల్లి సైదులు, ఓర్సు నాగులు, జిట్ట పాపమ్మ, తొంట అయిలమ్మ, కోక నవిత, కాసర్ల పర్వతమ్మ, మురారిశెట్టి సత్తమ్మ, కొమ్ము మంజుల, ఎర్ర ఈరమ్మ, చిందాల జయమ్మ, వల్లందాసు లాస్య, రామనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో భద్రతా చర్యలు చేపట్టాలి

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రం ,పరిసర గ్రామాల ప్రజలు గణేష్ ఉత్సవాల సందర్భంగా పురస్కరించుకొని తగువిధంగా భద్రతా చర్యలు చేపట్టాలని సీఐ. సురేందర్ రెడ్డి చెప్పారు. ఆలేరు పట్టణంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన అంశాల గురించి స్థానికులతో చర్చించారు. గణపతి ఉత్సవాలలో ఉత్సవ కమిటీ సభ్యులువిగ్రహాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి.వెంకట శ్రీనివాస్,స్థానికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

1.10.2023 నాటికి 18 సంవత్సరాలు కలిగిన యువతీయువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి కోరారు.బుధవారం మండల పరిధిలోని అమరవరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటు హక్కు నమోదుపై నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు.ఓటరుజాబితాలో తప్పులు ఉంటే ఓటర్లు సరిచూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏంపీఎం సౌజన్య, సిని పరిమళరాణి, వీవోఏ సైదమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అవగాహనతోనే వ్యాధులు దూరం

నవతెలంగాణ-హుజూర్‌నగర్

అవగాహనతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని కీటక జనిత వ్యాధుల నియంత్ర. జిల్లా అధికారి డాక్టర్ సాహితి అన్నారు.బుధవారం పట్టణంలో దోమల నిర్మూలన చర్యలను మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించారు.ఇండ్ల చుట్టుపక్కల నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు.నీరు నిల్వ ఉండడంతో దోమలు వ్యాప్తి చెంది మలేరియా, డెంగ్యూ, బోదకాలు, మెదడు వ్యాపు వంటి వ్యాధులు వస్తాయన్నారు. డ్రై డేను పాటించాలని,నీటితొట్లు, డ్రమ్ములు,ఓవర్‌హెడ్‌ట్యాంకులు ఒక్కరోజు ఖాళీగా ఉంచి శుభ్రపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ నూర్జహాన్, ఇందిరాల రామకృష్ణ, మాధవ, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి



జర్నలిస్టు డేను పురస్కరించుకొని బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య నివాసంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి మందడి పద్మారెడ్డి, కందుకూరి లక్ష్మయ్య సహకారంతో జర్నలిస్టులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పద్మా రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికి తీసేది జర్నలిస్టులేనన్నారు.కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు జరుగుతున్న అన్యాయం పై స్పందించి వారి సమస్యలను ప్రభుత్వానికి ప్రజలకు తెలియజేసే బాధ్యత జర్నలిస్టుల మీద ఉందని చెప్పారు. జర్నలిస్టు వృత్తి కత్తిమీద సాము లాంటిదని, కత్తికంటే కలం గొప్పదని కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు చేస్తున్న సేవలను గుర్తించి ఘనంగా సన్మానం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి గాదరి సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు జలగం రామచంద్రయ్యగౌడ్, అయితే శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని చందన స్కూల్‌లో బుధవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్ని కృష్ణుడు, గోపికమ్మ వేషధారణలో అందరిని అలరించారు. అనంతరం ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.- చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో బుధవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణ, ఆటపాటలతో నృత్యాలు చేశారు. అనంతరం ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుత్తా కవితగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మైకెల్ రాబర్ట్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.- పట్టణకేంద్రంలోని గ్రీన్ గ్రో పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు గోపికలు, చిన్ని కృష్ణుడు వేషధారణతో నృత్యాలు చేశారు. అనంతరం ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చౌటుప్పల్



భువనగిరి

భువనగిరి : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వాత్సల్య ఫార్మసీ కళాశాల నందు యాజమాన్యం నిర్వహించిన నిర్వహించిన ఉట్లు కొట్టే వేడుకలో భాగంగా అధ్యాపకులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వాత్సల్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చైర్మన్ నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపల్ డాక్టర్ జిలకర వెంకట సురేష్ గారు, అసోసియేట్ ప్రొఫెసర్ జె సురేంద్రారెడ్డి, బి నాగేశ్వరరావు, డాక్టర్ బి రంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ భవాని , బి సాయి కృష్ణ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అధిక దిగుబడి వచ్చేందుకు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి

ఎమ్మెల్యే పైళ్ల, ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

రైతులకు అధిక ఆదాయం పెరగాలని సీఎం కేసీఆర్ ఆయిల్ ఫామ్ సాగుకు రాయితీలు అందిస్తున్నారని భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం భువనగిరి మండలంలోని సిరివేణికుంట గ్రామంలో నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జక్కా కవితా రాఘవేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ మొక్కలు భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి లు నాటి మాట్లాడారు. అధిక దిగుబడి వచ్చే సాగు కావాలని, అన్నదాతల ఆదాయం పెరగాలి,



ఎవుసం దండుగ కాదు, పండుగలా ఉందనే రోజులు రావాలని, రైతులు రాజులు కావాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తునారని అన్నారు. మనం నూనె దిగుమతి చేసుకునే రోజులు పోయి, మనమే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే రోజులు రావాలనే ఆలోచనల నుంచి పుట్టిందే ఆయిల్ పామ్ సాగు అని, ప్రభుత్వం నుంచి వచ్చే ఈ ఆయిల్ పామ్ సాగుని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, జిల్లా హర్టికల్చర్ అధికారి అన్నపూర్ణ, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, గ్రామ సర్పంచ్ జాక్క కవిత రాఘవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, సింగిల్ విండో మాజీ చైర్మన్ బలుగురి మధుసూదన్ రెడ్డి, జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, సిరివేణికుంట సర్పంచ్ లు పడాల అనిత వెంకటేష్, మద్ది బుచ్చిరెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సామల వెంకటేశ్, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీల ఓంప్రకాష్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కేతావత్ మహేందర్ నాయక్,మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, కేశపట్నం రమేష్, అబ్బగాని వెంకట్ గౌడ్, సందెల సుధాకర్,పుట్ట వీరేశం,సర్పంచ్ లు కునుసోత్ మంజీ నాయక్,కునుసోత్ రెడ్డి నాయక్, బొడ్డు లక్ష్మీ మైసయ్య,మెగావత్ సక్రు,నాయకులు జిట్టా కృష్ణారెడ్డి,ముల్లే నాగేంద్రబాబు, గ్రామశాఖల అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్, వనం రమేష్, గోగు సిద్ధులు, కొండూరి సత్యనారాయణ, హలావత్ రెడ్డి నాయక్, శెట్టి శ్రీకాంత్, రాసాల శేఖర్, గోపె నరసింహ, సైరెడ్డి జంగారెడ్డి లు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ -రామన్నపేట

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బుధవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బిఆర్ఎస్ పార్టీలోకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు పట్టణంలో ఏర్పాటుచేసిన స్వీట్ పాన్ మసాలా షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మందడి ఉదయ్ రెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సర్పంచులు గుద్ధ నరసింహారెడ్డి, కోళ్ల స్వామి, ఎంపీటీసీ లు గొరిగే నరసింహ, ఎండి అమీర్, నాయకులు నీల దయాకర్, జాడ సంతోష్, బందెల రాములు, బద్దుల రమేష్, బత్తుల వెంకన్న, బొడ్డు అలయ్య, రామిణి రమేష్, ఎండి ఇనాయత్ బెగ్, బాలగోని శివ, ఎండి నాజర్, ఆముద లక్ష్మణ్, ఎండి అస్లాం బెగ్, దుండుగుల సమ్మయ్య, సల్ల సత్య ప్రకాష్, ఆవుల శ్రీధర్, ఆవుల నరేందర్, జెట్టి శివ, చిన్నపాక రమేష్, జడల శాంతి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ ఒకేషనల్ కళాశాల స్వాగత వేడుకలు

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని రావిభద్రారెడ్డి ఫంక్షన్ హాల్లో బుధవారం విజ్ఞాన జూనియర్ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ జరుపుకున్నారు. జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల చైర్మెన్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి యొక్క భవిష్యత్తు కార్యచరణ గురించి దిశా నిర్దేశం చేశారు. ప్రిన్సిపల్ బర్ల బిక్షం మాట్లాడుతూ పట్టణంలోని ఒకేషనల్ జూనియర్ కళాశాలలో మా విజ్ఞాన్ ఓకేషనల్ జూనియర్ కళాశాల ముందు వరసలో ఉందన్నారు. డైరెక్టర్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ ఒకేషనల్ విద్యని అభ్యసించడం వలన విద్యార్థులు త్వరగా ఉపాధి అవకాశాలు పొందవచ్చని అదేవిధంగా ఉన్నత విద్యా అవకాశాలు కూడా పెంపొందించుకోవచ్చన్నారు. కరస్పాండెంట్ మల్లికార్జున్ ు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ గురించి మార్కులు సాధించి అదృష్టం మీద ఆధారపడకుండా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మరియు కాలేజీకి మరియు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకుని రావాలని తెలియజేశారు. ఫ్రెషర్స్ పార్టీ నందు విద్యార్థులు ఆటపాటలతో సంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం వైస్ ప్రిన్సిపాల్ పరశురాములు, మహేందర్, నరసింహ, వెంకటేశ్వర్లు, చైతన్య, వెంకటేష్ , లావణ్య త్రిపాఠి మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.